




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 15 | నవంబర్ | 2023 | పేజీలు : 15


# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### కాంగ్రెస్లో చేరిన ఖమ్మం డిప్యూటీ మేయర్
### పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి తుమ్మల

**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** ఖమ్మంలోని బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, సుడా డైరెక్టర్ ముక్తార్‌పాషా బిఆర్ఎస్‌ను వీడి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నవాళ్లంతా అప్పుడు బిఆర్ఎస్ నుండే గెలిచారని, వారికి ఏనాడూ తాను ఫోన్ చేయలేదని, వారే పరిస్థితులను అర్థం చేసుకుని కాంగ్రెస్‌లోకి చేరేందుకు వచ్చారని అన్నారు. అవినీతి, నీచమైన, దుర్మార్గమైన పాలన ఎప్పుడు చూడలేదని, కార్పొరేటర్లు తట్టుకోలేక ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్నారని అన్నారు. డిప్యూటీ మేయర్ చాలా మంచి పని చేశారని, ప్రజల అభిప్రాయం ఎట్ల ఉందో మనం ఇప్పుడు చూస్తున్నామని, ఈ పదిహేను రోజులు కష్టపడి పని చేసి అరాచక పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్పొరేటర్ నాగుల్‌మీరా మాట్లాడుతూ తనకు మంత్రి అజయ్ కుమార్ ఫోన్ చేసి బెదిరించారని, కేటీఆర్ గురించి మాట్లాడతావా...నీ సంగతి చూస్తా అంటూ హెచ్చరించారని వాపోయారు. మైనార్టీలు అంటే ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. నాకు ఏదైనా జరిగితే దానికి మంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు జావిద్ పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా దళిత బంధు అమలు చేస్తాం

### – సింగరేణి అధికారుల మెడల వంచి సింగరేణి నిర్వాసితులకు న్యాయం చేస్తాం
### – సత్తుపల్లి కి దళిత బంధు అమలు చేయలేకపోతే
### – ఎంపీటీసీ ,జడ్పిటిసి, సర్పంచుల పార్లమెంటు ఎన్నికలకు ఓట్లడగం
### – ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి నవంబర్ 14(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గానికి రాజకీయాలకుఅతీతంగా సత్తుపల్లి ప్రతి కుటుంబానికి దళిత బంధు అమలు చేస్తామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు, మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కిష్టారం, చెరుకుపల్లి, యాతాలకుంట, రేగళ్ల పాడు, బాచారం, బుగ్గపాడు, కాకర్లపల్లి గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కిష్టారం గ్రామంలో ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెత్తు బంధు, దళిత బంధు అమలతో పాటు వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని, సత్తుపల్లి పరిసర ప్రాంత ప్రజలకు సింగరేణి వల్ల వాతావరణ పొల్యూషన్ అవుతుందని సింగరేణి మెడల వంచి ఈ ప్రాంతంలో నిర్వాసితులకు తప్పకుండా న్యాయం చేస్తామని, దళిత బంధు సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఎన్నికలు ఐన వెంటనే ప్రాధాన్యత క్రమంలో అమలుపరుస్తామని లేని పక్షంలో స్థానిక 2లో..

# కల్మషం లేని కంటికి కన్నీరు...

### – అంత పెద్దమనిషి చిన్నపిల్లాడు అయిపోయాడు...
### – కదిలి వచ్చిన కార్యకర్తల మాటలు విని కందాళ భావోద్వేగం....

7లో



# బిఆర్ఎస్ డబ్బులు తీసుకుని పోపు డబ్బాలో దాచుకోండి...!

### – మీ మనస్సులో ఉన్న హస్తం గుర్తుకు ఓటేయండి
### – గెలిచాక పాలేరును అభివృద్ధిలో పరుగులు పెట్టిసా
### – ఎన్నికల పర్యటనలో పొంగులేటి

**తిరుమలాయపాలెం, నవంబర్ 14 (మనం న్యూస్):** పదేళ్లలో దోచుకుని దాచుకున్న లక్షకోట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడు... రేవంత్ రెడ్డిని ... నన్ను ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాడు... ఇందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేకు 200 కోట్లు పంపించాడు... అక్కాచెల్లెమ్మలు ఆ డబ్బులు మీవే... వివిధ రూపాల్లో మీ దగ్గర దోచుకున్న డబ్బుల్లోనే కొంత తిరిగి మీకు ఇస్తున్నారు... వాటిని తీసుకుని మీ మనస్సులో ఉన్న హస్తం గుర్తుకు ఓటేయండని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం, కొక్కిరేణి, యర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్ల చెర్వు, దమ్మాయిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతీ గ్రామంలోనూ పొంగులేటికి పూలతో ఘనస్వాగతం లభించింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు.

ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే ఉన్న శీనన్న కావాలా... పదవి ఉండి కూడా ఏమీ చేయలేని వారు కావాలా మీరే నిర్ణయించుకుని ఓటేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. కొంతమంది నాయకులు తిరుమలాయపాలెం మండలాన్ని దత్తత తీసుకోవాలని కోరుతున్నారని... కానీ మీ అందరికీ మాట ఇస్తున్నా ఒక్క తిరుమలాయపాలెమే కాదు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను దత్తతగా తీసుకుని అభివృద్ధిలో ఉరుకులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ యర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లం రాము, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి వీరభద్రం, వైఎస్సార్ టీపీ నుంచి నర్సింహారావు, కొత్త బాలాజీ తదితరులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, రామసహాయం నరేష్ రెడ్డి. పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, ఎంపీటీసీలు అంబేద్కర్, చుంచు వెంకటేశ్వర్లు, సైపుద్దీన్, బత్తుల రవికుమార్, కర్నాటి రాజేంద్ర ప్రసాద్, ముక్కపాటి నాగేశ్వరరావు, పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ శ్రీను, సండ్ర వెంకన్న, సత్తిపాటి నాగేశ్వరరావు, సర్పంచ్ లు రాజు, చుంచు రాములు, ఎంపీటీసీ గోళ్ల లింగయ్య, సీపీఐ మండల బాధ్యులు బత్తుల రాధాకృష్ణ, ఉన్నం రాజశేఖర్ ఆలస్యం నరేందర్ అన్నబోతుల కృష్ణ పూలపొంగు నరసరావు సీతారాం నాయక్ పట్టాభి కొత్త బాలాజీ తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి అంటే రోడ్లు, డ్రైయినేజీలు కాదు

- అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు..
- నిత్య ప్రజా సేవలోనే మా కుటుంబం
- కాంగ్రెస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 14 ( మనం న్యూస్ )** : అభివృద్ధి అంటే రోడ్లు, డ్రయినేజీలు కాదని, అవినీతి సొమ్ముతో ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్ బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దయానంద్ మాట్లాడారు. తెలంగాణ లో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులు హుటా హుటిన పనులు మొదలు పెట్టి వాటిని పూర్తి చెయ్యకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసారన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, డ్రైనేజీలు మాత్రమే కాదు....సత్తుపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ పూర్తి గా అవినీతి మయం చేసి వందల కోట్లు సంపాదించారన్నారు. అవినీతి డబ్బు తో ఎన్నికలకు వెళ్ళాలి అనుకుంటే ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ దెబ్బతింటుందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు చాలా తెలివైనవారు, మీ అవినీతి, మీ రౌడీయిజం, మీ కుతంత్రాలు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. నా కుల సర్టిఫికెట్ గురించి నన్ను పిలిపించి మాట్లాడకుండానే నా ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేపించారని, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బరిలో నేను లేకపోయినా నా సతీమణి డాక్టర్ మట్టా రాగమయి నిలబడ్డారు... ఈసారి నిన్ను ఓడించాటానికి నేను అవసరం లేదు, నా సతీమణి రాగమయి దయానంద్ చాలని స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ, తెలుగుదేశం పార్టీ సహకారం తో ఎమ్మెల్యే ని ఓడించటం తథ్యమన్నారు. ప్రజల్లో నిత్యం వున్నాము, నిత్యం ప్రజా సేవే చేస్తూ వున్నాము... ప్రజలే మా దేవ్వుళ్ళు.... మా కుటుంబాన్ని నమ్మి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది... కాంగ్రెస్ పార్టీ కీ ధన్యవాదములు.... అందరం ఏకమత్యంగా వున్నాము.... ఒకరు, ఇద్దరు కాంగ్రెస్ పార్టీ ని మోసం చేసి పార్టీ ని విడిచి వెళ్లినా వాళ్ళ అనుచరులు మొత్తం కాంగ్రెస్ పార్టీ లోనే వున్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటాము. బిఆర్ఎస్ పార్టీ డబ్బు ప్రభావమా లేదా కాంగ్రెస్ పార్టీ ప్రజా అభిమానమా చూసుకుందాం అన్నారు. సత్తుపల్లి సింగరేణి బాధితుల సమస్యలు మీ కంటికి కనిపించలేదు గాని వాళ్ళ ఓట్లు కావాలా... సింగరేణి బాధితులే సత్తుపల్లి లో మీకు బుద్ది చెబుతారు.... సత్తుపల్లి నియోజకవర్గం లో, సత్తుపల్లి పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవినీతి బయటకు తీస్తాం....కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరిస్తే, గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు త్వరలో బుద్ది చెబుతారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు. తమకు సహకరిస్తున్న సిపిఐ పార్టీ కీ, తెలుగుదేశం పార్టీ కీ, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సిపిఐ పార్టీ నాయకులు ఆదినారాయణ, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, జిల్లా సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, తెలుగుదేశం పార్టీ , కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు శివా వేణు, నాయకులు బొంతు శ్రీను, సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, పెనుబల్లి మండలం సీనియర్ నాయకులు సీతారాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్ దూదిపాళ్ళ రాంబాబు, నాగుల్ మీరా, మందపాటి పద్మజా, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, సింగరేణి ఏరియా కార్యదర్శి నరకుల్లా అప్పారావు, ఉపసర్పంచ్ ధనుంజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంభాని రాక తో బిఆర్ఎస్‌లో జోష్...

- మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి విక్రమార్క చేసింది శూన్యం
- ఆయన గెలుపు కేవలం తన రాజకీయ లబ్ధి కోసమే....
- నా గెలుపు మధిర ప్రజల కోసం : లింగాల కమల్‌రాజ్





**మధిర /ముదిగొండ, నవంబర్ 14(మనం న్యూస్):** కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు అభ్యర్థించారు. మంగళవారం నాడు ఉదయం ముదిగొండ మండలంలోని వల్లాపురం, అమ్మపాట, వనం వారి కృష్ణాపురం గ్రామాలలో మాజీ మంత్రి, సీనియర్ నాయకులు స్తంభాన్ని చంద్రశేఖర్ , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కెసిఆర్ సహకారంతోనే మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని మధిర అసెంబ్లీ పై కూడా గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. తిరిగి మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. అలానే కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000 వేల రూపాయలు జీవన భృతి అందిస్తామని పేర్కొన్నారు ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప చేస్తామని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ లాంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా పరిపాలన అందించినటువంటి ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటలు పాటు విద్యుత్ సరఫరా అందించిన రాష్ట్రం ఒక తెలంగాణ మాత్రమే అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిల్పిన కేసీఆర్ కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బట్టి విక్రమార్క చేసింది శూన్యమని బట్టి విక్రమార్క గెలుపు కేవలం తన రాజకీయ లబ్ధి కోసం మాత్రమే అని నా గెలుపు మధిర ప్రజల కోసం అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు భట్టిని మీ బిడ్డగా ఆశీర్వదించండి

## 20 వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని

**మధిర, నవంబర్ 14(మనం న్యూస్):** మధిర నియోజకవర్గం అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి భట్టి విక్రమార్క చేసిన కృషిని గుర్తించి మరోసారి అండగా నిలవాలని మధిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రజలను కోరారు. మంగళవారం మధిర పట్టణంలోని 20వ వార్డులో ఆమె కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లిన ఆమె బొట్టుపెట్టి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీ పత్రాలను అందజేసి భట్టి విక్రమార్క కు అండగా నిలవాలని కోరారు. ఈ క్రమంలో ఆమె పలువురు వృద్ధులను ఇల్లు లేని నిరుపేదలను కలిసి ముచ్చటించారు.వారి సమస్యలను తెలుసుకున్న ఆమె కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా కొత్త రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని తెలిపారు ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలను అందించడమే కాకుండా గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే అందించడం జరుగుతుందని, ప్రతి గృహానికి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా అందించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ అని ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని నందినివిక్రమార్క పేర్కొన్నారు.మధిర నియోజకవర్గం అభివృద్ధికి జిల్లా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని,భట్టి విక్రమార్కకు మద్దతుగా నిలిచి అఖండ విజయంతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళ నాయకులు పాల్గొన్నారు.

# జక్కేపల్లి ఎస్సీ కాలనీ నుంచి 20 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** కూసుమంచి మండలం జక్కేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు. ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. యువకులు మరింత ఉత్సాహంతో మీ శీనన్న భారీ మెజారిటీ కోసం ప్రచారం చేయాలని కోరారు. జట్టి రామకృష్ణ, ఈగలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో సీహెచ్. అనిల్, కమలాకర్, బాబు, మనోజ్, సాయి, మదన్, వెంకీ, చింటూ తదితరులు ఉన్నారు.

# రాజకీయాలకతీతంగా దళిత బంధు అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి)

సంస్థల ఎన్నికలు పార్లమెంటు ఎన్నికలకు ఓట్లు అడగబోమని ఈ సందర్భంగా ఆయన అన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే మహిళలకు సబ్సిడీపై 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సంక్రాంతి నుంచి అందించడం జరుగుతుందని, బీఆర్ఎస్ గత తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని నాలుగోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఈనెల 30న జరిగు సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటు ముద్ర కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజ్, సొసైటీ చైర్మన్ మామిళ్ళపల్లి కృష్ణయ్య, జడ్పిటిసి సభ్యులు కే రామారావు, బీఆర్ఎస్ నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, గోగుళమూడి బాలాజీ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి,పలు గ్రామపంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు మహిళ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**మధిర,నవంబర్14(మనం న్యూస్):**భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూభారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూకు పిల్లల పట్ల ప్రేమ, ఆప్యాయత అమితమైంది. భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానిగా నాయకత్వం వహించిన మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ తన రాజకీయ జీవితానికి మాత్రమే కాకుండా, పిల్లలలో తన జీవితం ముడిపడిఉందన్నారు. యువత అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించడానికి, అతను భారతదేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వంటి వివిధ విద్యా సంస్థలను స్థాపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంగా శ్రీనివాసరావు, పారుపల్లి విజయకుమార్, నిడమనూరు వంశీ, బాలు నాయక్, ఎర్రగుంట రమేష్, చిలువేరు బుచ్చిరామయ్య, పత్తిపరపు సంగయ్య, చావలి రామరాజు,షేక్ జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు, కోటా డేవిడ్, కోట నాగరాజు, మాగం ప్రసాద్, బిట్రా ఉద్దండయ్య, మునుగోటి వెంకటేశ్వరరావు, మోదుగు బాబు, మాదాల రామారావు, తోట సాయి, రామారావు, గౌసుద్దీన్,వి వి నాయుడు మొదలగువారు పాల్గొన్నారు.

# భరత్ విద్యాసంస్థల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



**మధిర,నవంబర్14(మనం న్యూస్):** చిల్డ్రన్స్ డే సందర్భంగా భరత్ విద్యాసంస్థల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి, క్విజ్,డిబేట్ మరియు ఆటల పోటీల్లో విచిత్ర వేషాల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటరెడ్డి, హెడ్మాస్టర్స్ జింకల కోటేశ్వరరావు, ఉమా, ఇన్చార్జులు కటికల రవీందర్ రెడ్డి,స్రవంతి ఫిజికల్ డైరెక్టర్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రారంభమైన కార్తీకమాస పూజలు

**కారేపల్లి, నవంబర్ 14 (మనం న్యూస్):** కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు శివాలయాల్లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కారేపల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆకాశ దీపాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం తెల్లవారుజామున నుంచి ఆలయంలో శివలింగానికి అభిషేకాలు నిర్వహించి భక్తుల నామాలతో పూజలు నిర్వహించారు. ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోటమైసమ్మ ఆలయం, గేటు కారేపల్లి లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, కారేపల్లిలోని పెద్దమ్మ తల్లి ఆలయాలలో కొలువై ఉన్న శివలింగాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బిఆర్ఎస్ కు ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజీనామా

**– అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్లో చేరుతున్నా**

**– విలేకరుల సమావేశంలో బిందె రమేష్**



**కారేపల్లి, నవంబర్14 (మనం న్యూస్) ;** సింగరేణి మండలం బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిందె రమేష్ కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే రాములు నాయక్ కు టికెట్ నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 8వ తేదీన పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేశానన్నారు. ప్రస్తుత టీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ సైతం సరైన గౌరవం ఇవ్వకపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటానని పేర్కొన్నారు.

# పుణ్యపురం గ్రామంలో కాంగ్రెస్ బూత్ సభ్యుల ఎన్నిక



**వైరా, నవంబర్ 14(మనం న్యూస్):** నియోజకవర్గంలోని వైరా మండలం పుణ్యపురం గ్రామంలో మంగళవారం బూత్ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులుగా గద్దె మల్లికార్జున్ రావు, నాగన్న బోయిన కృష్ణ, వాక దాని రామకృష్ణ, ఆవుల నాగబాబు, కమ్మంపాటి కరుణాకర్ రావు, కమ్మంపాటి సుధాకర్, కమ్మంపార్టీ బాబు, యంగల కృష్ణయ్య, నాగనబోయిన పుల్లయ్య, చిర్రా ముత్తయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బిడికే రత్నం, మండల నాయకులు మచ్చ బుజ్జి, దాసరి దానేలు, తిరుపతిరావు, వైరా మండల టిడిపి నాయకులు సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు రాహుల్ గాంధీ, సోనియమ్మ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను గ్రామంలో ఉన్నటువంటి కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకదాని శ్రీనివాసరావు, వాకదాని నాగరాజు, రాచర్ల శ్రీనివాసరావు, బోల్ల వెంకటి, వాకదాని రంగయ్య, కల్లురి కొండలరావు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సారా విక్రయ దారుడి అరెస్టు



**కారేపల్లి, నవంబర్14 (మనం న్యూస్):** నాటు సారా తయారు చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రమణ పేర్కొన్నారు.సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన బానోత్ రాజేష్ నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నాడనే పక్కా సమాచారం మేరకు మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడి చేసి రాజేష్ ను అరెస్ట్ చేసి అతని వద్ద పది లీటర్ల సారా ను స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. రాజేష్ రెండు నెలల క్రితం సైతం సారా అమ్ముతూ పట్టుబడి తహసిల్దార్ ఎదుట బైండ్ ఓవర్ అయ్యాడని, ఇప్పుడు మరోసారి పట్టుబడటంతో లక్ష రూపాయల జరిమానా విధించామన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే బైండోరైన వ్యక్తులు పాఠశాల తయారు చేస్తున్న పట్టుబడితే జైలు శిక్షతో, పాటు జరిమానా సైతం విధించడం జరుగుతుందన్నారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ లో ఘనంగా బాలల దినోత్సవం

**– నేటి పిల్లలే రేపటి దేశ పిల్లర్లు**

**వైరా, నవంబర్ 14(మనం న్యూస్ ):** నెహ్రూ 134వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పి భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ మొదట ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పి. భుమేష్ రావు, డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళి కృష్ణ, కుర్రా సుమన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ అందరం అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని అన్నారు. అభం శుభం తెలియని ఆ పసి మనుసులు, పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు అందుకే దేశవ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవం ను జరుపుకుంటాము. దీనికి కారణం మన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జన్మ దినోత్సవం అని ప్రధానిగా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ బాలలంటే ఆయనకు ఉన్న ఎక్కువ మక్కువతో ప్రతి రోజు వారికోసం కేటాయించుకొని పిల్లలతో సరదాగా గడిపేవాడు అన్నారు.పిల్లలు నెహ్రు ని ప్రేమగా 'చాచా' అని పిలుచుకొనే వారు అని తెలిపారు. పిల్లలను జాతి సంపదగా బావించి అందరు వారి భవితవ్యానికి కృషి చేయాలని నేటి బాలలను రేపటి దేశ పిల్లర్లుగా తీర్చిదిద్దే భాధ్యత మన అందరకు ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాందాస్ నాయక్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు

**ఏన్కూరు, నవంబర్ 14(మనం న్యూస్):** అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు కాంగ్రెస్–సిపిఐ పార్టీల పొత్తుల్లో భాగంగా వైరా నియోజకవర్గంలోని సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ గెలుపుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఏన్కూరులోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాలులో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఏర్రా బాబు అధ్యక్షతన వైరా నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ.. రాష్ట్ర అధినాయకత్వం నిర్ణయం మేరకు అవకాశవాద రాజకీయవాది కేసిఆర్ ను గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని, ఈనెల 30న కొత్తగూడెం మినహా 118 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పొత్తులలో భాగంగా కొత్తగూడెం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి సిపిఐ కార్యకర్తపై ఉన్నదన్నారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా, క్రమశిక్షణ కలిగిన పార్టీగా సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం మన మీద పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ ఎన్నికలు కీలకమని, దేశ రాజకీయాలను మలుపు తిప్పే ఎన్నికలుగా అభివర్ణించారు. మతాల మధ్య అంతరాలను సృష్టిస్తున్న బీజేపీ, అవినీతి పాలన చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోవు గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషించాలని, కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్దామని అన్నారు. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని, మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే నియంతృత్వ పాలన వస్తుందన్నారు. వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో స్థానిక కాంగ్రెస్–సిపిఐ నాయకులు కమిటీలు వేసి సమన్వయంతో పనిచేసి రాందాస్ నాయక్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి చంద్ర నరేంద్ర, ఏన్కూరు మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, నాయకులు అమరనేని వీరభద్రం, వేముల కృష్ణ ప్రసాద్, తాళ్లూరి



అప్పారావు, ఉప్పెర్ల ఆనంద్ ప్రసాద్, తాళ్లూరి నరసింహారావు, నరేష్, శీను తదితరులు పాల్గొన్నారు.గెలిపించండి అండగా ఉంటా: రాందాస్ నాయక్ 2009 నుంచి ప్రజాక్షేత్రంలో ఉన్నానని, భగవంతుని దయతో ఈసారి తనకు అవకాశం వచ్చిందని ఆశీర్వదించండని వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మొదటినుంచి సిపిఐ పార్టీ, కూనంనేనితో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సిపిఐ కార్యకర్తలను కడుపులో పెట్టుకుంటానని, ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని కోరారు.

# అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెసోళ్లు దగాకోరులు

## ఆత్మీయ సమ్మేళనంలో కోటూరి మానవతారాయ్

**కల్లూరు నవంబర్ 14( మనం న్యూస్):** విద్యార్థి నేతగా ఉద్యమకారుడుగా కాంగ్రెస్ పార్టీలో 23 సంవత్సరాలు పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ నన్ను మోసం చేసిందంటూ బండి పార్థసారథి రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో కోటూరి మానవతరాయ్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం టికెట్ ఆశించి టికెట్ రాకపోవడంతో బంగపాటుకు గురై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిన మానవతారాయ్ కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని సభాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు నుండి 23 సంవత్సరాలు పార్టీ కోసం పనిచేస్తే చివరికి అవమానమే మిగిలిందని కాంగ్రెస్ లో దళితులకు సరైన గౌరవం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. జెండా పట్టి కష్టపడినోడిని వదిలేసి ఎవరైతే



ఎక్కువ పైసలిచ్చారో వారికే టికెట్లు అమ్ముకున్నారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం టికెట్ ఆశించిన అభ్యర్థి నుండి మూడు కోట్లు తీసుకొని సీనియర్ నాయకులైన సంభాని చంద్రశేఖర్ ను పార్టీ కోసమే పనిచేసిన నన్ను నిలువున మోసం చేశారని అన్నారు. బిఆర్ఎస్ ను నమ్ముకున్న నాయకులను కేసీఆర్ ఉన్నతమైన స్థానాల్లో ఉంచాడని అన్నారు. సత్తుపల్లిలో సండ్ర గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కాంగ్రెస్ ను ఖాళీ చేసేదాకా నియోజకవర్గంలో తిరుగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మా కష్టంతో గెలిచి..బీఆర్ఎస్‌కు అమ్ముడు పోయాడు

- సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్
- పొంగులేటి గెలుపుకై మండల సిపిఐ పార్టీ తీర్మానం
- ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పొంగులేటి ప్రసాద్ రెడ్డి

**ఖమ్మం రూరల్, నవంబర్ 14(మనం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ.. త్యాగం.. పట్టుదల.. కష్టంతో కందాల ఉపేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి కోట్ల రూపాయలు తీసుకొని బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయారని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ విమర్శించారు. ఎన్నికల్లో పంచబోయేవి డబ్బులు మనవేనని తీసుకొని హస్తం గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు . మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని కస్నా తండా పంచాయతీలో సిపిఐ , కాంగ్రెస్ శ్రేణులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఎమ్మెల్యే కందాల కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నాడని, ఓటమి భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. సిపిఐ పార్టీ బలపరిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకై ముమ్మర ప్రచారం నిర్వహించి భారీ మెజారిటీతో గెలిపించుకోనున్నట్టు పేర్కొన్నారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... దందాల ఎమ్మెల్యే కందాలకు కాలం చెల్లిందని శీనన్న మీ అందరికీ అండగా ఉండబోతున్నారన్నారు. పొత్తుల్లో భాగంగా కొత్తగూడెంలో కూనంనేని సాంబశివరావు విజయానికి అన్న శ్రమిస్తున్నారన్నారు. నా కాంగ్రెస్ ,కామ్రేడ్ సోదరులు, ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి శీనన్నకు భారీ మెజారిటీ అందించాలన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎన్నికల్లో భారీ మెజార్టీని బహుమతిగా అందిస్తామని శ్రేణులతో కలిసి తీర్మానించారు. అనంతరం తండాలో పలు కుటుంబాలను ప్రసాద్ రెడ్డి పరామర్శించి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు అజ్మీర రామ్మూర్తి నాయక్ , సర్పంచ్ అజ్మీర ఆశ , ఎంపీటీసీ బానోతు రామ్మూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు బానోత్ పాప , వెంకన్న, మారుతి, ఉపేందర్ ,జగన్ తదితరులు పాల్గొన్నారు.

**– దారేడులో సిపిఐ జనరల్ బాడీ సమావేశం**

సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకై దారేడులో ఆ శాఖ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. పొంగులేటిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూర గంటి సంగయ్య, నాయకులు బత్తిని సీతారాములు, వాసం వెంకటేశ్వర్లు, షేక్ నూరుశా, బత్తుల వెంకన్న, షేక్ జిలాని, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రతాపనేని రఘు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రచార పర్వానికి సిద్ధమైన కాంగ్రెస్ శ్రేణులు



**కారేపల్లి, నవంబర్14 (మనం న్యూస్):** కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ ప్రచార పర్వానికి మండల కాంగ్రెస్ నాయకులు సిద్ధమయ్యారు. మంగళవారం మండల పరిధిలోని చిమ్నా తండా, పాత కమలాపురం, కొత్త కమలాపురం, మేకల తండా, దుబ్బ తండా, గేటుకారేపల్లి, రెగులగుడెం, రొట్టమాకు రేవు పరిసర గ్రామాలలో అభ్యర్థి రోడ్డు మ్యాప్ ను పరిశీలించి కార్యకర్తలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తలారిచంద్ర ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారని 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో మొట్టమొదటగా కాంగ్రెస్ వైరా నియోజకవర్గాన్ని గెలుచుకోబోతుందని, ఆ దిశగా కార్యకర్తలందరూ ఇప్పటికే సంసిద్ధులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, బీసీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరరావు, ఆలోత్ నందరాజ్, తాజుద్దీన్, గుగులోత శ్రీను నాయక్, మజీద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**కూసుమంచి, నవంబర్ 14 (మనం న్యూస్):** స్థానిక మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఎర్షద్ అహ్మద్ విచ్చేసి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటితరం బాల బాలికలు అందరూ కూడా మొబైల్స్ కి ఆకర్షితులై వారి ఉజ్వలమైన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. అలా కాకుండా నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి ఉన్నతమైన స్థానాలలో మీరందరూ నిలిచి మీ యొక్క తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలకు మంచి కీర్తిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా అబినయించి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు . ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతి ప్రధానం చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ జహ్నవి , ప్రైమరీ ఇంచార్జ్ పాపారావు , అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు.

## ఆళ్లపాడులో కాంగ్రెస్‌కు షాక్



**బోనకల్, నవంబర్ 14(మనం న్యూస్):** మండలంలోని ఆళ్ల పాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ మరీదు వెంకయ్య గౌడ్, అల్లిక కాశయ్య, పదిలం కొండలు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కొత్త వారిని పాతవారిని సమన్వయం చేస్తూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతనికి మరింత కృషి చేయాలని, పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కమల్‌రాజు పేర్కొన్నారు.

# ధన బలానికి జన బలానికి మధ్య పోటీ

... రంగులు మార్చే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి
.... జనం కోసం నికరంగా నిలిచే వారిని గెలిపించాలి
... పాలేరులో ఎర్రజెండా ఎగరటం ఖాయం
... సిపిఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం




**తిరుమలాయపాలెం, నవంబర్ 14(మనం న్యూస్):** రానున్న 30వ తేదీన పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ జరుగుతుందని ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. మంగళవారం మండలంలో ని మేడిద పల్లి పిండిప్రోలు వేదుళ్ళ చెరువు గ్రామాలలో విస్తృతంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మంగళహారతులు, పూలమాలలతో తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. ఆయా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిసేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరేట్ శక్తులు రాజకీయాలలో చేరి కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ యోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్లడంతో పేదల సమస్యలు పట్టింపు లేదన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గల మెత్తని వారిని, అవకాశవాదం డబ్బు మదం అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. పాలేరు ఎన్నికల్లో అవకాశవాద, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేస్తున్నారని, వారు గతంలో ఏ పార్టీలో ఉన్నారో, నేడు ఏ పార్టీ తరపున పోటీ చేస్తున్నారో, రేపు మరే పార్టీలోకి చేరుతారో చెప్పుకోలేని, నమ్మకం లేని పరిస్థితుల్లో వారు ఉన్నారన్నారు. జనం సమస్యలు మరచి నిద్రపోయే వ్యక్తులకు ఓటు అనే ఆయుధాన్ని ఇవ్వడం వల్ల ప్రయోజనం శూన్యమన్నారు. జనం వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపిస్తానన్నారు. రాజకీయాలంటేనే పరిచయం లేని వ్యక్తి 2014లో సిపిఎం దయతో ఎంపీగా ఎన్నికై డబ్బు అహంకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ సీట్లను గెలిచి తీరుతానని శపథాలు చేసే వ్యక్తి, ముందు తన గెలుపు సంగతి ప్రశ్నార్థకంగా మారుతున్న విషయాన్ని గ్రహించుకోవాలన్నారు. పాలేరు ప్రజలు చాలా చైతన్యవంతమైన వారని, నీ ఊసరవెల్లి రాజకీయాలను ఇక్కడ సాగనివ్వరన్నారు. 2004లో ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన ఫలితాల మాదిరిగా పాలేరులో రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమన్నారు. రాష్ట్రంలో హంగు వస్తుందని బిజెపి కలలు కంటుందని జంపు జిలానీలతో అధికారం చేపడతామన్న ఆశలు నెరవేరవేరన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇట్లాంటి జంపు జిలానీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీల విధానాలు, సిద్ధాంతాలపరంగా జనం కోసం చిన్ననాటి నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమించి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం నుంచి వచ్చి నికరంగా నిలబడుతూ జనం కోసం కలబడుతున్న తనకు ఓటు అనే ఆయుధం ఇవ్వడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం కార్పొరేట్ల పరం కాకుండా రక్షించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే పెళ్లిళ్లు పేరంటాలకు వెళ్లడం తప్ప తాను చేసింది ఏమీ లేదన్నారు. ఏనాడు దళిత గిరిజనుల సమస్యలు, ఉపాధి కూలీలు, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై పనిచేసిన వ్యక్తి కాదన్నారు. మరో వ్యక్తి డబ్బు అహంకారంతో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. ఓటర్లను తమ డబ్బులతో అడ్డమీది కూలీలుగా మార్చుతారేమోగాని వారి చేత ఓటు వేయించుకోలేరన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ కాంగ్రెసులు నూతనంగా దొరల పాలనకు తెరతీయాలని కుట్ర చేస్తున్నారన్నారు. వారి కుట్రలను తిప్పికొట్టేలా ఓటర్లు చైతన్యవంతమై తమ్మినేని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో గెలిచే అసెంబ్లీ స్థానాలలో మొట్టమొదటిది పాలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సీతం జిల్లా నాయకులు ఎస్ డి జియవుద్దీన్ , సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ షేక్ బషీరుద్దీన్ సిపిఎం సీరియల్ నాయకులు దొండేటి ఆనందరావు నరసయ్య సిపిఎం గ్రామ కార్యదర్శి పప్పులు ఉపేందర్ బింగి రమేష్ రావుల వెంకటరామిరెడ్డి కొత్తపల్లి వెంకన్న పల్లి నాగన్న పప్పుల ప్రసాద్ మోటపల్లి శ్రీను దొండేటి నిర్మలరావు రామనబోయిన రవి పిట్టల పాపారావు పిట్టల రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఘనంగా సహకార వారోత్సవాలు

... రైతులకు సేవలో ముందుకు దూసుకెళ్తున్న డిసిసిబి బ్యాంక్
... కష్టమర్లకు మరిన్ని సేవలు : బ్రాంచ్ మేనేజర్ పాముల మంగయ్య

**కూసుమంచి, నవంబర్ 14 (మనం న్యూస్):** కూసుమంచి మండల కేంద్రంలో గల డిసిసిబి బ్యాంకులో సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి, ఈ వారోత్సవాలు వారంరోజులు నిర్వహించనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ పాముల మంగయ్య తెలిపారు, వారం రోజులపాటు వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగనున్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ పాముల మంగయ్య జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ప్రభుత్వ ప్రత్యేక చొరవతో సహకార వ్యవస్థ పటిష్టంగా తయారైందని , రైతులు అడిగిన వెంటనే రుణాలు పంపిణీ చేసే స్థాయికి ఎదిగిందని బ్రాంచ్ మేనేజర్ మంగయ్య పేర్కొన్నారు. సకాలంలో రుణాలు పంపిణీ చేస్తున్నందున ఎక్కువమంది సహకార సంఘాలకు వచ్చి రుణాలు కావాలనే అడిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తెలిపారు.రైతులకు అన్ని రకాల రుణాలు పంపిణీ చేస్తున్నామని తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకొని తిరిగి వాయిదాలు సక్రమంగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్ ఆఫీసర్ వడ్యా



హనుమంతు, శరత్ చంద్ర, అనూష, గాయత్రి, నాగలక్ష్మి, నారాయణ, అజీమ్ పాల్గొన్నారు.

# తమ్మినేనికి ఎన్నికల ఖర్చు నిమిత్తం 500 రూపాయలు అందజేసిన పిల్లి నితిక

**తిరుమలయపాలెం, నవంబర్ 14 (మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పాలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం మంగళవారం పిండిప్రోలు ఎస్సీ కాలనీలో పర్యటిస్తున్న సందర్భంగా పిల్లి నితిక ఎన్నికల ఖర్చు నిమిత్తం 500 రూపాయలు ఇవ్వటంతో తమ్మినేని వీరభద్రం చిన్నారుల ఆశీస్సులు మాకుంటే మీ ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ బషీరుద్దీన్ సిపి మల్ల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం కార్యదర్శి పప్పులు ఉపేందర్ పప్పుల ప్రసాద్ వర్షపొంగు వీరన్న దొండేటి నిర్మల్ రావు రామనబోయిన రవి పిట్టల పాపారావు తదితరులు పాల్గొన్నారు

# కందాళ గెలుపు కోసం బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశం



**కూసుమంచి, నవంబర్ 14 (మనం న్యూస్):** కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ , పార్టీ బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశం పాలేరు గ్రామ పరిధి బివి రెడ్డి గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి , ఎంపీ నామా నాగేశ్వరరావు ,పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్త బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ విధివిధానాలను, ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్చార్జీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, జడ్పీటిసి ఇంటూరి బేబీ, ఆత్మ కమిటీ చైర్మన్ రామ సహాయం బాలకృష్ణ రెడ్డి, లోక్య తండా సర్పంచి ,ఎంపీటీసీ జరుపుల బాలాజీ నాయక్, జుజుల్ రావు పేట సర్పంచి పద్మ, పోచారం ఎంపీటీసీ పొట్ట అంజయ్య, నరసింహులగూడెం ఎంపీటీసీ రామ్ రెడ్డి, నేలపట్ల ఎంపీటీసీ దోమల సంతోషం, డిసిసిబి డైరెక్టర్ ఇంటూ శేఖర్ ,కూసుమంచి కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, రాజుపేట ఎంపీటీసీ మొదుగు వీరభద్రం, మహిళా నాయకురాలు తిప్పని అలివేలమ్మ, పడిశాల గోపయ్య ,పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆశిఫాశ, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ, గంగ బండ తండ సర్పంచ్ కిషన్, మల్లెడు వెంకటేశ్వరరావు, ముత్యాల గూడెం ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్లో ‘‘జాతీయ బాలల దినోత్సవం



**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవ వేడుకలు, స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. అనంతరం కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ కల్మషం లోని పిల్లలు అంటే నెహ్రూకి అమితమైన ప్రేమ, ఇష్టం అంటూ ‘‘దేశ నిర్మాణం జరిగేది పాఠశాలలోనే గాని, పార్లమెంట్లో కాదు’’ అని నెహ్రూ మాటలను గుర్తు చేశారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లాలంటే మంచి వ్యక్తిత్వం, సృజనాత్మకత, నిజాయితి, ఆరోగ్యం, జ్ఞానం, ఆవిష్కరణ, నైపుణ్యాలు, అంకితభావం, గౌరవం, ఉత్సాహవంతమైన శక్తి వంటి లక్షణాలు ప్రతి విద్యార్థి అలవర్చుకొని జాతి నిర్మాణానికి, దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేసారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్లో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా దేశ నిర్మాతలుగా తయారుచేస్తూ నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు..

# సండ్ర రథసారధిగా బండి ప్రచారం

### ... ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజలతో మమేకం ...పలు గ్రామాల్లో విస్తృత పర్యటన

**కల్లూరు, నవంబర్ 14 (మనం న్యూస్):** ఒక వ్యక్తి సమాజం నుండి విజ్ఞానం, వికాసం పొందుతాడని తద్వారా ఉన్నతమైన స్థానాలకు ఎదిగిన తర్వాత తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని ఆత్మీయ సమ్మేళనాలతో మండలంలో పర్యటిస్తున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సమాజ శ్రేయస్సే లక్ష్యంగా సత్తుపల్లి నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా ప్రజాదారణ పొందిన నాయకుడు సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం ప్రజలతో మమేకమై వినూత్న రీతిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదుటి వ్యక్తిని విమర్శించడం కంటే మన చేయగలిగిన పనిని, చేస్తున్న పనిని ప్రజలకు వివరిస్తే ప్రజలే ఆదరిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో దాదాపు అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందని, సమాజంలో అట్టడుగు వర్గాలుగా ఆర్థిక అసమానలతో కొట్టుమిట్టాడుతున్న దళిత సామాజిక వర్గానికి ఆర్థిక భరోసా కల్పిస్తే కుల మతాలకు అడ్డంకులుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపవచ్చని కేసీఆర్ మదిలో మెదిలిన అద్భుత రూపకల్పనే దళిత బంధువని అన్నారు. విదేశాల్లో ఉన్నోళ్లు, లేనోళ్లు తప్ప కులాల ప్రస్తావన ఉండదని అటువంటి సమాజాన్ని స్థాపించాలంటే విద్యే ప్రామాణికమని అన్నారు. యావత్ ప్రపంచం గౌరవించే అంబేద్కర్ కులం మతం కాదు. కేవలం ఆయన చదివిన చదువునే ప్రస్తావిస్తారు. సమాజంలో దళితులు ఉన్నతంగా ఎదిగినప్పుడే డిక్షనరీలో దళిత అనే పదం లేకుండా పోతుందని సమసమాజ నిర్మాణం కోసమే కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సమాజాభివృద్ధికి కృషి చేసే కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణకి ఎంతో అవసరమని అన్నారు. మీ పిల్లలు చదువుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా, విదేశీ విద్యకు సైతం సహకరిస్తుందని పిల్లలను చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మీదేనని అన్నారు. ప్రజారంజక పాలన అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని, అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సేవకుడు సండ్ర వెంకట వీరయ్య అత్యధిక మెజార్టీతో నాలుగోసారి గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, రైతు సమన్వయ మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఉద్యమ నాయకులు కోటూరి మానవతారాయ్, యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ, కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, భద్రాచలం, రాజశేఖర్, బి వి , ధర్నాశి కరుణాకర్ రావు, ధర్నాశి రాజు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# శిథిలమైన రాయపట్నం పంచాయతీ కార్యాలయం

**–కార్యాలయంలో ఉండేందుకు భయపడుతున్న సిబ్బంది**
**–గ్రామంలో పనిచేయని సీసీ కెమెరాలు –పంచాయతీ కార్యాలయం చుట్టూ మందు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం**
**–అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**మధిర,నవంబర్14(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామ పంచాయతీ శిథిలావస్థకు చేరుకుంది.. పై కప్పు అంత కూలిపోయి కార్యదర్శి ,సిబ్బంది కార్యాలయంలో కూర్చునేందుకు కూడా భయపడుతున్నారు. మిగిలి ఉన్న కప్పు ప్రదేశం ఎప్పుడు ఊడి పడుతుందో అని. రాయపట్నం గ్రామంలో కనీసం పంచాయతీ ఆఫీస్ను నిర్మించుకోలేని స్థితిలో ఉన్నారా అని ప్రజలు అంటున్నారు. సిసి రోడ్లు అయితే కమిషన్ కోసం నాణ్యతలేని నిర్మాణాలు చేపట్టారు కానీ పంచాయతీ కార్యాలయాన్ని ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు. నామాత్రంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు కానీ వాటి పర్యవేక్షించే నాధుడే లేడు అని ఇటువంటి పరిస్థితుల్లో రాయపట్నం గ్రామంలో అర్ధరాత్రులు ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్, బీసీ కాలనీ లో బడ్డీ కొట్టలతో పాటుగా కొన్ని సందర్భాల్లో జనాలు నిద్రపోతున్న సమయంలో జనావాసాలు మధ్య సిగరెట్లు ,గంజాయి మందు సేవిస్తూ కొందరు ఆకతాయిలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై పోలీసు వారు దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీంతో పాటుగా పంచాయతీ కార్యాలయం దగ్గరలో బడ్డీ కోట్లను ఏర్పాటు చేసి మందు గంజాయి లాంటి మత్తు పదార్థాలను అమ్మడంతో యువతను పెడదారి పట్టించే విధంగా కొందరు వ్యాపారస్తులు ధనార్జన చేస్తున్నారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీ కార్యాలయం దగ్గర్లో దేవుడి గుడి ఉంది ఎంతో పవిత్రంగా ఉన్నచోట మందు, గంజాయి ,మత్తు పదార్థాలు అపవిత్రం చేస్తున్న వారిపై అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం దేవుడి గుడి ఉన్న ప్రాంతాల్లో గ్రామపంచాయతీ నుండి గాని సంబంధిత అధికారుల నుండి కానీ ఎటువంటి అనుమతులు లేకుండా కలాపాలు సాగిస్తున్న బడ్డీ కొట్లను సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ వారు వెంటనే తొలగించాలని రాయపట్నం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గెలుపే లక్ష్యంగా కందాళ సతీమణి విజయమ్మ ప్రచారం

**తిరుమలాయపాలెం, నవంబర్ 14 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఇంటింటికి, గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ బచ్చోడు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి సాధర స్వాగతాలు పలుకుతూ ఎంతో అభిమానం చూపినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈసారి పాలేరు గడ్డ పైన బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజలలో కనబడుతుందన్నారు. ప్రజలు ఎవర్ని నమ్మడానికి సిద్ధంగా లేరని, మరొక మారు కందాళను గెలిపించాలని కోరారు. డిసెంబర్ మూడో తారీఖున విజయోత్సవ ర్యాలీ కోసం పాలేరు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల యాదగిరి,తోపాటు కార్యకర్తలు



ఆడపడుచులు పాల్గొన్నారు.

# ఏ పొరపాటు చేయొద్దు.. ఉపేందర్ రెడ్డిని గెలిపించాలి

### పాలేరు నియోజకవర్గ బూత్ స్థాయి కమిటీల సమావేశంలో ఎంపీ నామ



**కూసుమంచి ,నవంబర్ 14 (మనం న్యూస్):** ఈ నెల 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా కందాల ఉపేందర్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించేందుకు శక్తి యుక్తులు ప్రదర్శించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బీఆర్ ఎస్ కార్యకర్తలను , నాయకులను కోరారు. కూసుమంచిలో మంగళవారం జరిగిన బూత్ లెవల్ సమీక్షా సమావేశంలో కందాల ఉపేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని, ఎంపీ నామ నాగేశ్వరరావు బూత్ స్థాయి నేతలను కార్యోన్ముఖుల్ని చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన బూత్ స్థాయి కమిటీల సమావేశం సాయంత్రం ఆరు గంటల వరకు ఏకధాటిగా కొనసాగడం గమనార్హం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను బూత్ స్థాయిలో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజల్ని చైతన్యపర్చాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఈ పదేళ్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని, దేశంలోనే తెలంగాణా నెంబర్ వన్ అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రతి ఇంటికి పార్టీలకతీతంగా ఏదో ఒక లబ్ది చేకూరిందని చెప్పారు . కేసీఆర్ కు అండగా ఉండి, ఉపేందర్ రెడ్డి గెలువునకు కట్టుబడి పని చేయాలని నామ నాగేశ్వరరావు ఉద్బోధించారు. ఉపేందర్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నామ స్పష్టం చేశారు. సమావేశంలో ఆయా బూత్ స్థాయి కమిటీల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# మన ఓటు – మన పాలేరు ప్రోగ్రాం సక్సెస్

### ఓటు హక్కు పై అవగాహన కల్పించిన ఎంపీడీవో రమాదేవి



**కూసుమంచి ,నవంబర్ 14 (మనం న్యూస్) :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ,ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా, కూసుమంచి మండల కేంద్రంలో ఎంపీడీవో రమాదేవి ఆధ్వర్యంలో , స్థానిక బస్టాండ్ సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎన్నికలపై ,ఓట్లపై అవగాహన కోసం స్విఫ్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో తప్పనిసరిగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు, ఓటు వేయడం ప్రతి ఓటర్ విధి అని తెలిపారు, ఈ సందర్భంగా ఎలక్షన్స్ గురించి సవివరంగా హాజరైన ప్రజలకు తెలిపారు, ఓటు హక్కుని ఎలా వినియోగించుకోవాలో అనే వాటిని ప్రాక్టికల్ గా వివరించి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం పీ ఓ రామచంద్రరావు, స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మారెడ్డి రామలింగారెడ్డి, కూసుమంచి పంచాయతీ కార్యదర్శి శంకర్, పంచాయతీ కార్యదర్శి ఆళ్లగడప రమేష్. కూసుమంచి గ్రామపంచాయతీ కాంటాక్ట్ ఎంప్లాయ్ ఒక్కరిని రమేష్, కూసుమంచి ఐదవ వార్డు నెంబర్ ఎస్ వేణు, స్థానిక వ్యాపారులు బోనగిరి లక్ష్మీనరసింహారావు , పూల షాపు రవీందర్ నాయక్, బోనగిరి రాజేంద్రప్రసాద్, బోనగిరి ఆంజనేయులు, స్థానిక ప్రజలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్మషం లేని కంటికి కన్నీరు...

## అంత పెద్దమనిషి చిన్నపిల్లాడు అయిపోయాడు... కదిలి వచ్చిన కార్యకర్తల మాటలు విని కందాల భావోద్వేగం....



**కూసుమంచి, నవంబర్ 14(మనం న్యూస్):** కూసుమంచి మండలం పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో , మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో పాల్గొనేందుకు తిరుమలాయపాలెం ప్రచార కార్యక్రమాన్ని మధ్యలోని కందాళ వచ్చారు. హాల్ లోకి అడుగు పెట్టగానే కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు, పెద్ద ఎత్తుగా నినాదాలు చేశారు. లోకల్ బిడ్డ కందాళ, పాలేరు గడ్డ కందాల అడ్డా అంటూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హాలు దద్దరిల్లేలా చుట్టుపక్కల ప్రాంతం నినాదాలతో మారుమూగేలా పెద్ద ఎత్తున స్వాగతించారు, కదలి వచ్చిన కార్యకర్తల మాటలు విని స్టేజి మీదకి వచ్చి మాట్లాడుతూ కందాల భావోద్వేగానికి గురైనారు. వెంట ఉన్న అభిమానులను చూసి నోటి వెంట మాట రాలేదు. కన్న బిడ్డల్లా చూసుకున్న నాయకులు మోసం చేశారని స్టేజి మీద బాధపడ్డారు... అంత పెద్దమనిషి చిన్న పిల్లాడు అయిపోయాడు... స్టేజి మీద ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ ఒక్కసారిగా ఓదార్పు... స్టేజి మీద... అందరూ... ఉన్నారు.... నా వారు అనుకున్న... ఒకరు ఇద్దరు... తప్ప అని తన బాధను వెలిబుచ్చారు. పార్టీ మారిన ఆ దొంగ నాయకులు తప్ప... అడిగిన ప్రతివారికి కాదనకుండా, లేదనకుండా, పార్టీలకతీతంగా కులాలకు మతాలకు అతీతంగా సేవచేస్తున్న ఇంత మంచి మనిషికి ద్రోహం చేద్దామని ఎలా అనిపించిందని అందరూ చర్చించుకోవడం, తమ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దొంగ నాయకులు చేసిన ద్రోహం చూస్తుంటే ఛీ.... రాజకీయం అంటేనే..విరక్తి పుడుతుంది... అని కందాళ అభిమానుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాలు దద్దరిల్లేలా పాలేరు ప్రజలు ఎప్పుడు నీ వెంటే ఉంటారు, రెండోసారి నిన్ను గెలిపించుకొని తీరుతాం కందాలా అని భరోసా ఇచ్చారు. మేమందరం నీకు అండగా ఉండగా మీరు ఎందుకు బాధపడతారు ,నిన్ను గెలిపించుకొని తీరుతాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ కార్యకర్తల , నాయకుల ,ప్రజాప్రతినిధుల ఆనందాన్ని ఉత్సవాన్ని చూసి , పట్టుదలను చూసి భావోద్వేగానికి లోనైనాను అని అన్నారు , కచ్చితంగా రానున్న ఎన్నికల్లో మనమే అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచి తీరుతామని తెలిపారు.

# సంక్షేమాన్ని మరిచిన ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

## – శీనన్న ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

## – గడపగడపకు కాంగ్రెస్లో ప్రసాద్ రెడ్డి

**కూసుమంచి, నవంబర్ 14(మనం న్యూస్):** జన సంక్షేమాన్ని మరిచిన ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. మండలంలో మంగళవారం రాత్రి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం కొనసాగింది. మంగలి తండా నుంచి మొదలై.. బికారీ తండా, శీతలా తండా, భగవీత్ తండా, సోమలా తండా, మంద నరసయ్య గూడెం, ఎస్సీ కాలనీ లలో ప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయన్నారు. పక్కా ఇళ్లు కట్టించక, పట్టాలు మంజూరు చేయక, మౌలిక వసతులు కల్పించక సర్కారు ప్రజలను గోస పెడుతోందన్నారు. మీ శీనన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, నాయకులు సూర్యనారాయణ రెడ్డి, జొన్నలగడ రవి, భగత్ వీడు తండా సర్పంచ్ రవి, నాయకులు తేజావత్ రాజు, జి. వీరన్న, మంగ్యా, గోపా, వెంకన్న, దేవజీ, నందా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నుంచి కాంగ్రెస్ లోకి ....

## – పొంగులేటి సమక్షంలో చేరిక

**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** జనసేన పార్టీ పాలేరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ సురభి సూరజ్ కిరణ్ సహా మరో 500మంది ఆ పార్టీకి చెందిన యువకులు పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో వీరందరూ చేరారు. పార్టీలో చేరిన



వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోకి చేరిన వారిలో బొడ్లపటి జగన్మోహన్ రావు, జవ్వాది పూర్ణ చందర్ రావు, శ్రీనివాస రెడ్డి, వెంకట్, ఉదయ్, సాయి, వినయ్, మనోజ్, శ్రీనివాస్, గోవర్ధన్, ముఖేష్, లక్ష్మణ్, అనిల్, మనోజ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఓటరుకు స్లిప్పు అందేలా చర్యలు

## రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**ఖమ్మం, నవంబర్ 14(మనం బ్యూరో):** ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా కట్టుదిట్టమైన కార్యాచరణను జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్దం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీలప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని, వివిధ రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ లను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, సూచనల మేరకు వెబ్ కాస్టింగ్ ప్రక్రియకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు అందేలా కార్యాచరణ చేపట్టి, నోడల్ అధికారిని నియమించనున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలలు కనండి...వాటి సాధన కు కృషి చేయండి...

## ఎస్.ఎఫ్.ఎస్.బాలల దినోత్సవ వేడుకల్లో డా.గుండాల ధాత్రి

**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు విద్యార్థులు జీవితంలో రాణించేందుకు కలలు కంటు వాటి సాధనకు కృషి చేయాలని ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.గుండాల ధాత్రి సూచించారు. మంగళ వారం బాలల దినోత్సవం సందర్భంగా నగరం లోని ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నిరంతరం పాఠశాల కు హజరౌతు ఉపాధ్యాయులు చెప్పేదానిని వినటంతో పాటు బట్టీ పట్టే విధానాన్ని వదిలి దానిని అర్థం చేసుకొనే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సమాజంలో సైంటిస్టులు గా, డాక్టర్లు గా,ఇతర ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచిన వారంతా ఇదే తరహా లో వారి విద్యార్థి జీవితాన్ని మలుచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించారని తెలిపారు.విద్యార్థి జీవితంలో ప్రణాళిక తో కూడిన కృషి,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చుఅని వెల్లడించారు. విద్యార్థులు విద్య తో పాటు సమాజంలో చోటు చేసుకునే విషయాల మీద కూడా అవగాహన పెంచుకుని దానిలోని మంచి నీ గ్రహిస్తూ ముందుకు సాగాలన్నారు.అదేవిధంగా విద్యార్థులు రాణించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. దీనికోసం క్రమశిక్షణ తో కూడిన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక



కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.చివరగా ఈ విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బొంతు ప్రసాద్, చర్చ్ ఫాదర్ ఆంటోనీ, జర్నలిస్ట్, టియుడబ్ల్యూ జె (టిజేఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. కె. జానీ పాషా, ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య లతో పాటు పలువురు పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు....

# నెట్ బాల్ జాతీయ జట్టుకు ఆర్జేసి విద్యార్థి ఎంపిక

## అభినందించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ

**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** భారత దేశం లోని హర్యానా రాష్ట్రంలో త్వరలో జరగనున్న జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర స్థాయి జట్టులో ఖమ్మం ఆర్జేసి కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జి. వసంత ఎంపికయ్యారు. ఇటీవల తెలంగాణా లోని గజ్వేల్ జిల్లా లో నవంబర్ 3నుండి 5వరకు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి న ఆమె తదుపరి డిసెంబర్ నెలలో హర్యానా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైంది.కాగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థిని నీ ఛైర్మన్ గుండాల కృష్ణ మంగళవారం



అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్య తో పాటు విద్యార్థులకు ఆసక్తి గల రంగాల్లో వారిని ప్రోత్సహించడం జరుగు తుందన్నారు.దీనిలో భాగంగానే తమ కళాశాల విద్యార్థులు ఇటువంటి విజయాలను ఎన్నో సాధించారని తెలిపారు. సైంటిస్టులు గా,ప్రభుత్వ అధికారులు గా, క్రీడాకారులు గా, కళాకారులుగా వివిధ రంగాల్లో ఉద్యోగులుగా స్థిర పడిన తమ విద్యార్థులు గర్వ కారణం అన్నారు. భవిష్యత్ లో కూడా ఇటువంటి ప్రోత్సాహం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మి పతి, ఇంచార్జీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు....

# ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

## దద్దమ్మలకు ఓటు వేసి మోసపోవద్దు

## సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు, నవంబర్ 14 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం నాడు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికలలో భాగంగా సోమవారం నాడు పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఓ చారిత్రాత్మకమని ఆయన అన్నారు, సభకు దాదాపుగా 70 వేల నుంచి 80 వేల మంది హాజరయ్యారని ఆయన అన్నారు,మరోసారి తనను గెలిపిస్తే ప్రజల ఆశీర్వాదం సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు, తెలంగాణ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ని స్వయంగా చూసి వారి అద్భుతమైన ప్రసంగాన్ని చెవ్వులారా వినాలనే ఆసక్తితో అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారున్నారు, జనం కాలినడకన గుంపులు గుంపులుగా ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లలో స్వచ్ఛందంగా సభ స్థలానికి వేలాదిమంది చేరుకున్నారని వివరించారు. ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారని అన్ని వర్గాల ప్రజల పెద్ద సంఖ్యలో హాజరయ్యారన్నారు చుట్టుపక్కల రోడ్లన్నీ కూడా జనంతో నిండిపోయినయని జన ప్రభంజనం కనిపించింది అన్నారు , యావత్ దేశం తెలంగాణ అభివృద్ధి వైపే చూసే విధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి బంగారు తెలంగాణ అభివృద్ధి గా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరి కుటుంబాలు లేవన్నారు ఇప్పటివరకు ప్రభుత్వ లబ్ధి పొందిన ప్రతి ఒక్కరికి ఆశీర్వాదం బిఆర్ఎస్ కే ఉంటుంది అన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని ప్యారాచూట్ నాయకులు దద్దమ్మలకు ఓటు వేసి మోసపోవద్దని అభివృద్ధి అనేది రేగా సాధ్యమని 10 సంవత్సరాల కిందట నియోజకవర్గమ్ ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉంది ప్రజలు గమనించాలని చేతగాని నాయకులకు ఓటు వేయొద్దని సూచించారు. ఈ నెల 30 తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.

## అనుమతి లేకుండా

## మా స్థలం లో అక్రమంగా ఇసుక నిల్వ చేశారు



**బుర్గంపహాడ్, నవంబర్ 14 (మనం న్యూస్) :** బుర్గంపహాడ్ మండల కేంద్రంలో గల గౌతమిపురం కాలనీ లో అక్రమ ఇసుక నిల్వలు. గౌరవనీయులైన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బుర్గంపహాడ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాల్వొంచ, గౌరవనీయులైన డీఎస్పీ పాల్వొంచ గౌరవనీయులైన కొత్తగూడెం పోలీస్ సూపరింటెండెంట్ కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి నమస్కారం అందరికి నా విజ్ఞప్తి నా లేదా నా భాగస్వాముల అనుమతి లేకుండా, బుర్గంపహాడ్‌లో ఉన్న మా ప్రాంగణంలో ఎవరో ఇసుకను డంప్ చేస్తున్నారు. ఆ ఇసుక మాఫియా డంపర్లను శిక్షించాలని సవినయంగా కోరుతున్నాను. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమీపంలో ఉన్న బూర్గంపహాడ్‌లో ఉన్న మా భూమిలో ఇసుక డంప్ చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్/ఎస్.వేల్పాక్ బి.ఎస్.ర్ ప్యాకేజింగ్ యూనిట్ మేనేజింగ్ పార్టనర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి కోరారు.

## దేశానికి దిశ, దశ నిర్ధేశించేది బాలలే



**పినపాక, నవంబర్ 14 (మనం న్యూస్ ) :** భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ బాలల దినోత్సవం వేడుకల్లో పలు పాఠశాలల్లో ముఖ్యఅతిథిగా ఎంఈఓ వీరాస్వామి హాజరై మాట్లాడారు.నేటి బాలలే రేపటి పౌరులన్నారు. దేశానికి దిశ, దశ నిర్ధేశించేది బాలలే అన్నారు.విద్యతో పాటు క్రీడా రంగంలో కూడా విద్యార్థులు ముందుకు సాగి, విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు.పాఠశాలల్లో బాలల దినోత్సవ సందర్భంగా ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేయగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా చింతల బయ్యారం పాఠశాలలో మొక్కలను నాటారు. సెయింట్ మేరీస్, రాధిక, శ్రీవిద్య, ఎక్సలెంట్, గిరిజన ఆశ్రమ పాఠశాలలో సైతం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## చెరువులో చేప పిల్లల విడుదల

**పినపాక, నవంబర్ 14 (మనం న్యూస్ ) :** చేపల పెంపకానికి అనువైన సమయమని, మత్స్యకారుల సంక్షేమానికి మత్స్యశాఖ కృషి చేస్తుందని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పినపాక మండలంలో గల చెరువులో ఎంపీఓ వెంకటేశ్వరరావు చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను, సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. చెరువుల్లో నీరు సమృద్ధిగా ఉన్నందున చేప పిల్లలు పెరుగు తాయన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, సొసైటీ సభ్యులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కారు జోరు





**ఇల్లందు, నవంబర్ 14 ( మనం న్యూస్ ) :** ఇల్లందు నియోజకవర్గ పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు మండల పరిధి లోని మామిడి గుండాల గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో . 30 కుటుంబాలు కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి ఎట్టి వీరభద్రం ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు.. హరిప్రియ నాయక్ వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలి కోరారు.. మన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ప్రతిపక్ష కాంగ్రెస్ ,బిజెపి పార్టీల కుట్రలను చిల్లర చేష్టలను తిప్పి తిప్పికొట్టాల నివివరించారు. ఇల్లందు నియోజ కవర్గంలో 40 నుంచి 50 ఏళ్లుగా ఎందరో నాయకులు పాలించారని, కానీ ఏ ఒక్క నాయకుడు కూడా చిత్తశుద్ధితో ప్రజలను పట్టించుకోలేదని హరిప్రియ నాయక్ పరోక్షంగా ప్రతిపక్షాల నువిమర్శించారు... ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నేడు తెలంగాణ రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్టాలు అమలుచేస్తున్నాయన్నారు. మంచి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని, కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చలన్నారు.పార్టీలో చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఎప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు...... కాంగ్రెస్ , బిజెపి పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ.... అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే హరిప్రియ ని మళ్ళీ గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసుకుందాం అని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు శీలం రమేష్ కంభంపాటి రేణుక రామయ్య వీరభద్రం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల్లో ఆత్మగౌరవం... ఆత్మవిశ్వాసంతో పోటీలో ఉన్నా

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్
- రూ.135 ట్రాఫిక్ ఛలానా కట్టలేదని పిర్యాదు చేసిన వ్యక్తి నిజస్వరూపం ప్రజలు తెలుసుకోవాలి
- కొత్తగూడెం కు "అతిథులు" అవసరం లేదు





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (మనంప్రతినిధి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుతో తాను కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కామేష్ అన్నారు.మన కామేష్– మన కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో 25,26,27,35వ వార్డుల్లో మంగళవారం అశేష ప్రజనికంతో పర్యటించారు. బీఎస్పీ అభ్యర్థి కామేష్ ను చూసి ఆటో డ్రైవర్లు సైతం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో జనరల్ స్థానంలో దళితుడినైనా తాను పోటీ చేయడం ఇష్టం లేని ఒక వ్యక్తి తనపై తప్పుడు ఫిర్యాదులు చేశాడని అన్నారు.తనతో పాటు మరో 20 మందిపై కూడా ఫిర్యాదులు చేసినట్లు వాపోయాడు.తనపై ట్రాఫిక్ చాలన్ రూ.135 రూపాయలు కట్టలేదని పిర్యాదు చేసి అయన హోదాను ఆయనే తగ్గించు కున్నరాన్నరు. ప్రజాక్షేత్రంలో ఎవరైనా పోటీ చేయవచ్చునని తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చునని తెలిపారు. తాను దొరననే అహంకారంతో తనపై పోటీ చేసేవాళ్లు గిరిజనులు, దళితులు, బీసీలు ఉండవద్దని ఒకే ఒక అక్కసుతో ఇలా వ్యవహరించడం తగదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఇంకా సదరు ఆ దొరకు బుద్ధి రావడం లేదని అన్నారు.ఇదేమి రాజరిక పాలన కాదని ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చునని తెలిపారు.ప్రజల మధ్యలోకి వచ్చి వారి సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో గెలవాలని సూచించారు.కొత్తగూడెంకు అతిథిగా వచ్చి నోట్ల కట్టలతో డబ్బు అహంకారంతో నియోజకవర్గం ప్రజలను కొనుక్కొని ఓట్లు వేయించు కుంటానంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు.తనకు 90శాతర్శు పైగా ఉన్న గిరిజన దళిత బహుజనుల మద్దతు ఉందని స్పష్టం చేశారు అన్ని వర్గాలను కలుపుకొని పోతుంటే జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, గెలుపు ఓటమి ప్రజాస్వామ్యంలో సహజమేనని గుర్తు చేశారు. గెలిచినా ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడమే తనకు తెలుసునని అన్నారు. ఓటమి చెందిన సదరు వ్యక్తి కనీసం నియోజకవర్గ ప్రజలను ఒక్కసారి కూడా పలకరించలేదని నామినేషన్ చివరి రోజు నోట్ల కట్టలతో కొత్తగూడెంలోకి దిగి చక్రం తిప్పుదాం అనుకుంటే కుదర దనన్నారు. అనుక్షణం ప్రజల శ్రేయస్సు వారి అభివృద్ధి కోసం పోరాడే తనకు ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు ఎవరిని కుయుక్తులు పడిన తన గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, పగవల రుద్రయ్య, రయారకుల జగదీష్, అవల ప్రవీణ్ కుమార్, అముధల మధు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ పాలనకు స్వస్తి చెప్పేందుకు హస్తంతో దోస్తీ



**బూర్గంపహాడ్, నవంబర్ 14 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల మసీద్ రోడ్ నందు చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం నాయకులు సిపిఐ సిపిఎం తో దోస్తీ కడుతూ త్రిమూర్తుల అవతారంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ మసీద్ రోడ్డు నందు కన్యదారి రమేష్, పూజల లక్ష్మణ్, ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం ఎన్నికల సమరం కొరకు నూతనంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పినపాక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాయం వెంకటేశ్వర్లు హాజరై పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ దౌర్జన్య పరిపాలనకు స్వస్తి చెప్పాలని సంక్షేమ పథకాల పేరుతో పేదల ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న గులాబీ పరిపాలనను మట్టు పెట్టాలని పేదల జీవితాల్లో వెలుగు నింపే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు సభాముఖంగా ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా బాలల దినోత్సవం



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14 (మనం న్యూస్) :** అన్నపురెడ్డిపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలో మంగళవారం రోజున బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం అంటే జవహర్ లాల్ నెహ్రూ నవంబర్ 14 వ జన్మించారు. ఇందువలన వారి పుట్టిన రోజును తనకు ఎంతో ఇష్టమైన బాలల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. నెహ్రూ భారత స్వాతంత్ర పోరాటం లో పాల్గొన్నా తరువాత మొదటి ప్రదాన మంత్రి గా పని చేశారు. ఆయన కి పిల్లలంటే చాలా ఇష్టం అందుకే ఆయన పుట్టిన రోజునా బాలల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. అందుకే పిల్లలందరూ ఎంతో ఆనందంగా గడపాలని వారికి అనేక రకాల ఆట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తారు. అందులో భాగంగా మండలం లోని ఎర్రగుంట, రాజాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ చైతన్య ప్రవేట్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించరు. అట్టి పాఠశాలల లో స్వయంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠశాలలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు, ఇన్చార్జి గా పలువురు ఎన్నిక





**ఇల్లందు, నవంబర్ 14 (మనం న్యూస్) :** ఇల్లందు. బి.ఎస్.పి పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర అధ్యక్షతన బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడిగా అజ్మేరా వెంకన్న నుంచే ప్రసాదాలు ఎన్నుకోవడం జరిగింది. బహుజన సిద్ధాంతాన్ని ఆకర్షితులై, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కటోర శ్రమను చూసి పార్టీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇర్ప రవికుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో 85% కంటే ఎక్కువ ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. ఈ జాతులను ఏకం చేసి రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామని, సమసమాజ స్థాపన చేసి అందరికీ సమాన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితిలో రావడానికి బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఎన్నికైన అధ్యక్షులు బహుజన రాజ్యాధికారం వచ్చి తీరుతుందన్నారు. మన భవిష్యత్తు మారాలంటే బహుజనులకు రాజ్యాధికారం రావాలని దానికోసం అహర్నిశలు కష్టపడతామన్నారు.

## టీడీపీ ని విమర్శించే స్థాయి ఎవరికీ లేదు..

### తెలుగుదేశం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి చందా మధు..



**కరకగూడెం, నవంబర్ 14 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం తెలుగుదేశం పార్టీ నందమూరి తారక రామారావు వ్యవస్థాపకులు ఎంతోమంది రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ అందులో కేసీఆర్ ఎమ్మెల్యేగా మంత్రిగా తెలుగుదేశం పార్టీలో కొనసాగారు ఆంధ్ర పార్టీ అని కేసీఆర్ కి తెలియదా అని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజకీయంగా ఎదిగిన తర్వాత కన్నతల్లి లాంటి పార్టీని వదిలిపెట్టడమే కాకుండా తెలంగాణ సెంటిమెంట్తో ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఉండకూడదని ఆయన స్వార్థం కోసం మాట్లాడుతూ ఉన్నారు అని ఆయన అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉంది అందుకే బిఆర్ఎస్ కి భయం పట్టుకుంది మీ పార్టీలో కొనసాగే వారు చాలామంది తెలుగుదేశం పార్టీలో ఉన్నంత పదవులు అనుభవించిన వారే తెలంగాణ రాష్ట్రం రెండుసార్లు అధికారాన్ని ప్రజలు ఇచ్చినారు ప్రజలకు మీరు ఇచ్చింది ఏం లేదు కాబట్టే మార్పు కోరుతున్నారు తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ ప్రతి మారుమూల ప్రాంతానికి రోడ్లు భవనాలు వాటర్ ట్యాంకులు చెరువులు చెక్ డ్యాములు దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్స్ డ్వాక్రా సంఘాలు రెండు రూపాయలు బియ్యం పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసిన పార్టీ తెలుగుదేశం తాలూకాలను మండలాలుగా ప్రజల దగ్గరగా అధికారులకు పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం అనీ అన్నారు.

## నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు



**మణుగూరు, నవంబర్ 14 (మనం న్యూస్) :** నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు అని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచంద్రరావు బాలల దినోత్సవం సందర్భంగా అప్పరి ప్రైమరీ స్కూల్ కూనవరం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని , నెహ్రూ కి పిల్లలన్న పువ్వులన్న ఎంతో ఇష్టమని, నెహ్రూను ఆదర్శంగా తీసుకుని విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదివి ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరుకొని భారతదేశాన్ని ప్రపంచంలో ముందు ఉంచాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నెహ్రూ జీవితం మనకు ఆదర్శం పై ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, స్కిప్పింగ్, కుర్చీ ఆట, లెమన్ అండ్ స్పూన్ మరియు పాటల పోటీలు నిర్వహించామని, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు లైన్స్ క్లబ్ మణుగూరు వారు బహుమతులు అందించడం ఎంతో సంతోషకరమని వారికి ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచంద్రరావు, చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సారయ్య, రఘునందన్, సింగం రవిబాబు, రేగా విజయలక్ష్మి, వీరు, పాండురంగారాజు లైన్స్ క్లబ్ సభ్యులు మత్తం శెట్టి నాగేశ్వరావు, ఆడ బాల నాగేశ్వరరావు , విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కష్టమైనా.. సుఖమైనా మీతోనే ఉంటాం..



**పాల్వంచ టౌన్, నవంబర్ 14 (మనం న్యూస్) :** భుజాల మీద కండవలేచారు మా పార్టీలోకి వచ్చారు అని పబ్లిసిటీ చేసుకున్నారు మేము పార్టీ మారలేదు వనమా వెంకటేశ్వరరావు గారితోనే ఉన్నాం బిఆర్ఎస్ పార్టీ మా పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే వారెవరో వచ్చి పాగా వేస్తాము అంటే మేము ఎలా వెళ్తాం ఇంటికి చుట్టాలు వస్తుంటారు పోతుంటారు నియోజవర్గానికి కష్టమైన సుఖమైన మా స్థానిక నేత మా నియోజకవర్గ పెద్ద వనమా వెంకటేశ్వరరావు గారి వెంటే మేము సర్పంచ్లు పాల్వంచ మండలం

## రూ. 20 లక్షల గంజాయి పట్టివేత



**పాల్వంచ, టౌన్ నవంబర్ 14 (మనం న్యూస్) :** స్కోడా కారులో రవాణా చేస్తున్న గంజాయి ని ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ స్పైడర్ అధికారులు పాల్వంచ వద్ద దాడి చేసి పట్టుకున్నారు.గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల సమీపంలోని రాజస్థాన్ ధాబాకు చెందిన అహ్మద్ రాజా, మహారాష్ట్ర కు చెందిన నగేష్ రాజస్థాన్ చెందిన రాజును అదుపులోకి తీసుకున్నారు గంజాయితో సహా స్కోడా కారు ( సీజీ 08 ఎస్ 9272) ఈ దాడిలో ఎన్ఫోర్స్మెంట్ ఏ ఈ ఎస్ తిరుపతి సిఐ సర్వేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ కరీం బాలు కానిస్టేబుల్ సుధీర్ హరీష్ వెంకట్ హనుమంతరావు విజయ్ పాల్గొన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ 20 లక్షలు ఉంటుంది. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏ ఈ ఎస్ తిరుపతి ఆధ్వర్యంలో దాడి చేశారు.

## పాల్వంచలోని కాసమ్ షో రూమ్ ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు



**పాల్వంచ, టౌన్ నవంబర్ 14 (మనం న్యూస్) :**షోరూమ్ ఓపెన్ చేసి నెల రోజులు కావస్తున్న అందులో పని చేసే కార్మికులకు జీతాలు ఇవ్వని వైనం.. కాసమ్ షోరూం ఓపెనింగ్ రోజు షాప్ యాజమాని ఇక్కడ స్థానికులకే 120 మందికి ఉపాధి కల్పించామని గొప్పలు.. కాసమ్ షో రూమ్ ఓపెన్ చేసి నెల రోజులు అయినా వాళ్లకు జీతం ఇవ్వకుండా 40మంది కార్మికులను ఉద్యోగం నుండి తీసివేసిన యాజ మాన్యం.



జీతాలు ఇవ్వా లంటూ ఆందోళన చేస్తున్న కాసం షో రూమ్ లో పనిచేసిన కార్మికులు.. కాసమ్ షో రూమ్ యాజ మాన్యం స్పందించక పోవడంతో షోరూం షెట్టర్ను కార్మికులు వేశారు.

# పినపాక ఎవరి అడ్డా కాదు..

- ధన అహంకార పార్టీలను ఓడించడమే సిపిఎం లక్ష్యం

- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**పినపాక, నవంబర్ 14 (మనం న్యూస్ ) :** పినపాక ఎవరి అడ్డా ఎవరి గడ్డ కాదని అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అడ్డా ఎక్కడ ఉందో ముందుగా తెలుసుకోని మాట్లాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న అధ్యక్షతన శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మతతత్వ బిజెపి పార్టీని ఓడించడమే కమ్యూనిస్టుల ముఖ్య లక్షమన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు తమ అడ్డా అని చెప్పుకోవడం కాదని కమ్యూనిస్టులు ఇలాకాలో బూర్జువా పార్టీలకు స్థానం లేదన్నారు. మునుగోడు లో అప్పటి పరిస్థితులను బట్టి బిజెపిని ఓడించడమే లక్ష్యంగా టిఆర్ఎస్ తో పొత్తుపెట్టుకుందన్నారు. ఆరోజు ఆ నిర్ణయం తీసుకోకపోతే ప్రస్తుతం మతతత్వ పార్టీ బిజెపి గెలిచి ఉండేదని దీంతో ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరిన నాయకులంతా దాంట్లోకి వెళ్లేవారు కాదా అంటూ ప్రశ్నించారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం పైన దృష్టి సారించి పార్టీని బలోపేతం చేశామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సీపీఎం అమ్ముడుపోయే పార్టీ కాదని, ఎవడైనా ఆమాట అంటే వారి తాటతీస్తామన్నారు. ధన అహంకారుల మెడలు వంచి, కొమ్ములు విరిచి పోరాటం చేసే వీరులు కమ్యూనిస్టులన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నాయని, రాజ్యాంగ వ్యవస్థలను తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నాయని, ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నాయని, ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చి వేస్తుందని మండిపడ్డారు. మతతత్వ పార్టీలకు ఇక్కడ చోటు లేదన్నారు. బిజెపిని ఓడించటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడిగు రమేష్, దుబ్బ గోవర్ధన్, శాఖ కార్యదర్శిలు, సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివక్షత చూపించడంలో కేసీఆర్ నే టాప్

భద్రాచలం ప్రాంతం పై కేసీఆర్ కు ఉన్న వివక్షత మరొకసారి నిరూపితమైంది.

గోదావరి నది అవతలి ఒడ్డున ఎన్నికల సభకు వచ్చిన కెసిఆర్ రామయ్యను దర్శించుకోవడానికి ఎందుకు రాడు

భద్రాద్రి రామయ్య, భద్రాచలం ప్రజలు తనకు అక్కరలేదు కాబట్టే ఇక్కడ అడుగు మోపడం లేదు...



**భద్రాచలం, నవంబర్ 14 (మనం న్యూస్ ) :** శ్రీ రాముడు నడయాడిన పుణ్యస్థలం అయిన భద్రాచలానికి రావడానికి కేసీఆర్ కుటుంబానికి ఎందుకు అంత భయం,భద్రాచలని అభివృద్ధికి నోచుకోకుండా,తీవ్రంగా అన్యాయం చేసిన మీరు,ఏ ముఖంతో భద్రాచలం ప్రజలను ఓట్లు అడుగుతున్నారు అని పిసిసి సభ్యులు బడగం శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఎస్.కె అజీమ్, సిపిఐ పార్టీ నాయకులు, కల్లూరి వెంకటేశ్వరరావు కేసీఆర్ తీరు పట్ల విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిరంతరం గత ప్రభుత్వాలు ఏం చేశాయని దూషించే మీరు,10 సంవత్సరాల్లో భద్రాచలానికి అమలుకానీ హామీలతో మోసం చేయడం తప్ప, మీరు ఈ ప్రాంతానికి చేసింది ఏంటి ,భద్రాచలం రామాయను,ప్రజలను మోసపురిత హామీలతో నయవంచనకు గురిచేసిన మీకు ఓటమి తప్పదు అని అన్నారు.గోదావరి అవతల ఒడ్డున ఎన్నికల సభకు వచ్చిన కెసిఆర్ కు,భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవాలనె అలోచన లేదా.. భద్రాచల రామయ్య పై,భద్రాచల ప్రజలపై సీఎం కేసీఆర్ కు ఎందుకు ఇంత వివక్ష, భద్రాద్రి రామయ్య కళ్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకురావడం ఎలాగా చేతకాదు,కనీసం ఎన్నికల మీటింగ్ కోసం ఈ 15 రోజుల్లో మూడుసార్లు జిల్లాకు వచ్చిన కేసీఆర్ భద్రాచలానికి రాకుండా ఎందుకు ఇక్కడి ప్రాంత ప్రజలపై వివక్షత చూపుతున్నాడు అని విమర్శించారు. నాలుగు, ఐదు రోజులు ముందే సీఎం కేసీఆర్ పర్యటన ఖరారు అయినప్పుడు ఎక్కడి బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా నిలబడుతున్న తెల్లం వెంకట్రావు కానీ, ఎమ్మెల్సీ తాతా మధు కి కానీ, ఒక్క అవకాశం మాకు ఇవ్వండి అని ప్రజలను నిత్యం మోసం చేస్తూ తిరిగే బి.ఆర్.ఎస్ నాయకులు కానీ కెసిఆర్ ని భద్రాచలం రామయ్య దర్శనానికి తీసుకురావాలన్న ఆలోచన ఆ మట్టిబుర్రలకు రాలేదా ,అంగరంగ వైభవంగా జరిగే రామయ్య కళ్యాణానికి పట్టువస్త్రాలు తీసుకురాని సీఎం కేసీఆర్ ని తొమ్మిదేళ్లుగా ప్రశ్నించలేని, బి.ఆర్.ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాత మధు కి భద్రాచల ప్రజలను ఓటు అడిగే హక్కు లేదు అని అన్నారు. భద్రాచల ప్రాంత అభివృద్ధి మాతోనే అని చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు, భద్రాచలం ప్రాంతంలో ఒక్క రూపాయి అభివృద్ధి ఈ పదేళ్లలో ఎందుకు చేయలేకపోయారు అని టిఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించాలని అన్నారు.భద్రాచలం తో పాటు, నాలుగు రాష్ట్రాలకు గిరిజనులకు ప్రాణవాయువు అయిన భద్రాచల ప్రభుత్వ ఆసుపత్రికి సిబ్బందిని నియమించకుండా, అవసరమైన ఎక్యుమెంట్ అందించకుండా, భద్రాచల ప్రాంతంలో నివసించే గిరిజన గిరిజన ఇతరులకు మెరుగైన వైద్య సేవలు అందకుండా చేశారు..ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి రవాణా శాఖ మంత్రిగా పదవి వెలగబెట్టిన పువ్వాడ అజయ్ కుమార్ తన అంగ బలం అర్థబలం చూపించుకోవడానికి భద్రాచలంలో పర్యటనలు చేయడం తప్ప, చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు.ఇలా అనేక సమస్యలతో భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా పదేళ్లపాటు వదిలేసిన బీఆర్ఎస్ పార్టీ..ఎలక్షన్ కోడ్ కి గంట ముందు ఉరుకులు పరుగులు మీద రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హడావుడి శంకుస్థాపనలు చేశారు.ఇప్పుడు బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా ఉన్న తెల్లం వెంకటరావు గతంలో

# ఏఎస్ఐ సత్యనారాయణకు అభినందన వర్షం

**బూర్గంపహాడ్, నవంబర్ 14 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోని సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం బూర్గంపహడ్ ఏఎస్ఐ వై.వి.వి సత్యనారాయణ యూనిఫామ్స్, షూస్ ను ఆసుపత్రి సూపరింటెండెంట్ శైలేందర్ చేతుల మీదగా అందజేశారు. వై.వి.వి సత్యనారాయణ వృత్తిరీత్యా పోలీస్ ఉద్యోగం వచ్చిన నాటి



నుండి నేటి వరకు పలువురికి సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆసుపత్రి సిబ్బందికి సహాయం అందించారు. ఆయన ఎన్నో ధార్మిక కార్యక్రమాలలో, దేవాలయాలకు, పాఠశాలల్లో విద్యార్థులకు, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించే మంచి మనసున్న ఆయనను బూర్గంపహాడ్ మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# కేసీఆర్ కు భద్రాచలంలో ఓటు అడిగే హక్కు లేదు

**గులాబీ జెండా పట్టుకోవడానికి**

**భద్రాచలం నాయకులు సిగ్గుపడాలి**

**కారం పుల్లయ్య ఘాటు వ్యాఖ్యలు**

**భద్రాచలం, నవంబర్ 14( మనం న్యూస్) :** భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాక అడుగడుగున భద్రాద్రి వాసుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరిస్తున్న కేసీఆర్ కి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఎన్నికల ప్రచారం కోసం కూడా భద్రాచలం పాదం మోపని కేసీఆర్ నాయకత్వంలో నడిచేటువంటి గులాబీ జెండాను పట్టుకునేందుకు భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు సిగ్గుపడాలని సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య ఘాటుగా విమర్శించారు. పట్టణంలోని నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఓట్ల కోసం పర్యటిస్తున్న ముఖ్యమంత్రి భద్రాచలం నియోజకవర్గం రాకపోవటం దుర్మార్గమైన చర్యని అన్నారు. భద్రాచలం సీతారాముల కల్యాణానికి తలంబ్రాలు తీసుకురాకపోగా రామయ్య చిత్రపటానిసైతం తిరస్కరించడం కేసీఆర్ అహంకార వైఖరికి నిర్దర్శమని అభిప్రాయపడ్డారు. అడుగడుగునా భద్రాద్రి వాసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా భారత అధినేత వ్యవహరించడం ప్రజలు గుర్తించాలని ఈ ఎన్నికలలో భద్రాచలం నియోజవర్గం నుండి ఒక్క ఓటు కూడా వెయ్యకుండా భద్రాచలం ప్రజల చైతన్యాన్ని కేసీఆర్ కి చూపించాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో గత ఐదు సంవత్సరాలలో నుండి స్థానిక శాసనసభ్యులుగా ఉన్న పొద్దెం వీరయ్య పై వస్తున్న అవినీతి ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలని హితవు పలికారు. నియోజవర్గ అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయకుండా సంక్షేమ పథకాలలో అవినీతిగా పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టిఆర్ఎస్ పార్టీలకు ఒకేసారి తగిన బుద్ధి చెప్పే అవకాశం ఈనెల 30 తారీఖున ప్రజలకు వస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి ఎర్రజెండా పార్టీని అసెంబ్లీలో ఒక పంపాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# వనమా గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

- ఓటు అభ్యర్థిస్తున్న చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు కౌన్సిలర్లు

- గడప గడపకు వనమా కార్యక్రమం





**కొత్తగూడెం, నవంబర్ 14 (మనం న్యూస్) :** టూరిస్టు నాయకులు ఈ కొత్తగూడెం నియోజకవర్గానికి అవసరంలేదని, నియోజకవర్గాన్ని, ప్రజానీకాన్ని అంటిపెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే వనమానే ఈ ఎన్నికల్లో గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. మంగళవారం రెండవరోజు పట్టణంలోని ఐదవ వార్డు గంగాబిషన్ బస్తీ, ప్యూన్బస్తీ, నర్సెస్ క్వార్టర్స్ ఏరియాలలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు 'గడప గడపకు వనమా'' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్క ఓటరును కలుసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేసిన పనులను, సంక్షేమ పథకాలను సవివరంగా వివరించి, అవగాహన కల్పించారు. పిలిస్తే పలికి సమస్యలను పరిష్కరించే ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అని, అలాంటి ఎమ్మెల్యేను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ అభ్యర్థి వనమాకే దక్కుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులే మళ్ళీ గెలిపిస్తాయన్నారు. ఈ సంధర్భంగా ఓటర్లు తమ అభిప్రాయాలను సైతం ప్రజాప్రతినిధులకు వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు తమ కుటుంబాలకు అందుతున్నాయని, కారు గుర్తుపై ఓటు వేసి ప్రభుతాన్ని అధికారంలోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీతో పాటు వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు సాహేరా బేగం, కూరపాటి విజయలక్ష్మీ, మోరె రూప, వనచర్ల విమల, అజ్మీరా సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, మాదా సత్యవతి, రుక్మాంగధర్ బండారి, కౌడగాని పరమేష్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాసరెడ్డి, పాలోజు సత్యనారాయణచారి, బోయిన విజయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ యూసుఫ్, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీలా పూర్ణ, ఎం.ఎ.రజాక్, గుమ్మడెల్లి దుర్గ, పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, పితాని సత్యనారాయణ, మాచర్ల శ్రీనివాస్, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఎవరూ చేసిందేమీ లేదు

- ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను

- బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి పోడియం బాలరాజు



**బూర్గంపహాడ్, నవంబర్ 14 (మనం న్యూస్) :** మాజీ ఎమ్మెల్యే పాయం గాని, ప్రస్తుత ఎమ్మెల్యే రేగా గాని,పినపాక నియోజకవర్గనికి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధికి కావాల్సిన వనరులు, నిధులు, నీళ్లు అన్నీ ఉన్నా వారి స్వార్థ ప్రయోజనాలకు తప్ప మరి ఎవిధంగా కూడా అభివృద్ధి చేయలేదు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పోడియం బాలరాజు అన్నారు. ప్రజా ప్రతినిధులు తమ స్వార్థం కోసం 2005లో గ్రామపంచాయతీ గా ఉన్న మణుగూరును మున్సిపాలిటీ చేయడం వల్ల అనేక గ్రామ ప్రజలు ఉపాధిని కోల్పోయి మూడు పూటలా తిండి దొరక్క చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. నేను కూడా పినపాక నియోజకవర్గం లోని నాకు ఇక్కడ లోటుపాట్లు ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని తెలుసు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ%ళి% రుణం తీర్చుకునే అదృష్టం వచ్చిందని ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో నేను చేసి చూపిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకునై ఉంటూ ఆపద సమయంలొ అపన్నహాత్తం అందిస్తానని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు



**ఆళ్లపల్లి, నవంబర్ 14 ( మనం న్యూస్) :** చేను పనికి ట్రాక్టర్ పై వెళ్తున్న గిరిజన మహిళ, గొత్తికోయ యువతికి తీవ్ర గాయాలైన ఘటన ఆళ్ళపల్లి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ముత్తాపురం గ్రామానికి చెందిన పాయం స్వరూప సొంత చేను పనికి కూలీకి అదే గ్రామంలోని బాసోల్ల గుంపుకు చెందిన మడకం దేవిని తీసుకుని ట్రాక్టర్ పై కూర్చుని వెళ్తున్న క్రమంలో మార్నెల వాగు మూల మలుపు వద్ద పట్టు తప్పడంతో ట్రాక్టర్ పై నుంచి స్వరూప, దేవి రోడ్డు పై పడ్డారు. ఈ ప్రమాదంలో మడకం దేవి తలకు, మెడ, బుజం భాగంలో.. పాయం స్వరూప కాలు విరిగి, తలకు తీవ్రంగా గాయాలయ్యాయని వైద్యులు అర్వపల్లి రేవంత్ తెలిపారు. క్షతగాత్రులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి వైద్యాధికారి రిఫర్ చేశారు.

# దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ...

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు..**



**కరకగూడెం, నవంబర్ 14 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం, బట్టుపల్లి గ్రామానికీ చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, స్థానిక సర్పంచ్ పినపాక నియోజకవర్గ నాయకులు తోలెం నాగేశ్వరరావు,ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. అనంతరం వారు మాట్లాడుతూ.ఎమ్మెల్యే రేగ కాంతారావు కాంగ్రెస్ పార్టీ లో గెలిచి అభివృద్ధి పేరుతో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలుసుకొని ఈరోజు మహిళలు,కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు అన్నారు. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారు తెలంగాణ ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని, కావున హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లని గెలిపించాలని కోరారు.దేశంలో,రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పినపాక నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకటించినటువంటి పథకాలను కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం ఉపసర్పంచ్ రావుల రవి, పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి నితిన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకులు ఏర్ర సురేష్ , జలగం కృష్ణ, బరపటి వెంకన్న, షేక్ రఫీ, కరకపల్లి నాగేష్, కుంచెం వీరన్న, దూసరి వెంకన్న, వగలబోయిన శ్రీను, వెలిశాల రవి, డాక్టర్ వెంకన్న, కరకపల్లి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు షేక్ ఇలియాజ్, శివరాత్రి సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి గోతిలో పడ్డ యువకుడు



**ఆళ్లపల్లి, నవంబర్ 14 ( మనం న్యూస్ ) :** మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపు తప్పడంతో ఓ యువకుడు గోతిలో పడిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ఆళ్ళపల్లి ఎంపీఓ బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ములకలపల్లి మండలం మాధారం గ్రామానికి చెందిన గుమ్మడి శ్రీను అత్తగారిల్లైన మేడారం సమీపంలోని నార్లాపురం గ్రామంలో గర్భిణిగా ఉన్న తన భార్యను చూసి మంగళవారం ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో గుండాల మండలం కాచనపల్లి, ఆళ్ళపల్లి మండలం అనంతోగు గ్రామాల మధ్య అడవిలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు కోసం గ్రావెల్ తీసిన గోతిలో బైక్ సమేతంగా పడ్డాడు. అటుగా వెళ్తున్న ఆళ్ళపల్లి ఎంపీఓ బి.శ్రీనివాసరావు పోలీసులకు సమాచారం ఇచ్చి ఓ ప్రైవేట్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది శ్రీనుకు ప్రథమ చికిత్స అందించి, శీను ఫోన్ ద్వారా అతని కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది సమాచారం ఇవ్వడంతో వచ్చి, ఆళ్ళపల్లి 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం జిల్లా కేంద్రానికి మరో వాహనంలో తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే గుర్తు తెలియని వ్యక్తి కారు ఆళ్ళపల్లి కొత్తగూడెం ప్రధాన రహదారిలో సంపత్ నగర్ గ్రామ సమీపంలో అదుపు తప్పి గోతిలోకి దూసుకెళ్లిందని అటుగా వెళు_న్న ఆళ్ళపల్లి మండల వాసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

### చేసి రిమాండ్ పంపిన ఎస్ ఐ షాహినా...



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14 (మనం న్యూస్) :** గత నెల 25వ తేదీన రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారులో గల శివాలయం వద్ద కొంతమంది వ్యక్తులు మద్యం త్రాగి రెండు గ్రూపులుగా గొడవ పడుతున్నారని డయల్ 100 కి సమాచారం రాగా డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్ టి. గోపాలకృష్ణ మరియు ఎల్. సర్వేశ్వరరావు లు అట్టి గొడవ జరిగే చోటుకి వెళ్లి వారిని వెళ్ళిపొమ్మని చెప్పగా ఒక గ్రూపు లో కొంతమంది మేము లోకల్ అని మేము ఇక్కడి నుంచి వెళ్ళిపోము అని మీరేంటి మాకు చెప్పేది అని డ్యూటీలో ఉన్న పోలీసు వారిపై దురుసుగా ప్రవర్తించి కానిస్టేబుల్ ను గాయపరిచారు, సదరు కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ఆ గ్రూపులో ని 9 మంది వ్యక్తులపై 1. రుంజ నాగు, 2.రుంజ హరినాథ్, 3.పింగిళి సుధీర్, 4.- మైనర్ బాలుడు, 5- మైనర్ బాలుడు, 6.బడుగు సాయిబాబుట సాయి, 7.కనపర్తి శశిభూషణ్ కుమార్టసుధాకర్, 8.బలుసు నాగేంద్ర బాబు %జు%9.తలారి అజయ్ ల పైన కేసు నమోదు చేసిన ఎస్ ఐ షాహినా ఈరోజు వారిని అరెస్టు చేసి కొత్తగూడెం కోర్టుకు రిమాండ్ కు పంపగా కొత్తగూడెం కోర్టు వారు వారిని జ్యూడిషియల్ కస్టడీకి పంపించినారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అధికారి గణేష్



**దమ్మపేట, నవంబర్ 14 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎన్నికల ఐఏఎస్ అధికారి ఎస్ గణేష్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించారు అనే దానిని పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు ఉండడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు పకడ్బందీగా పారదర్శకంగా జరిగే విధంగా, చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ముజాహిద్, పాల్వంచ డిఎస్పి వెంకటేష్, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, దమ్మపేట ఎస్సై రవికుమార్, ఎంపీడీవో నాగేశ్వరరావు, సెక్టర్ అధికారులు, ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# మరోసారి గెలిపించండి

- బిఆర్ఎస్ అభ్యర్థి ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావు
- అభివృద్ధిలో కెసిఆర్ మార్క్ స్పష్టంగా ఉంది
- బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం
- టూరిస్టులను నమ్మకండి





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14( మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న తనను మరోసారి గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గం లోని సుజాతనగర్ మండలంలో విస్తృతంగా ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అభివృద్ధిలో కెసిఆర్ మార్క్ స్పష్టంగా ఉందని, అభివృద్ధి అంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమని, టూరిస్టులను నమ్మవద్దని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే తనని గెలిపించాలని వనమా ఓటర్లను కోరారు. బంజారాలను బిఆర్ఎస్ అభ్యర్థి కొత్తగూడెం ఎంఎల్ఎ ఉద్దేశించి మే రా నాం వనమా నాయక్ అంటూ బంజారా భాషకు అనుగుణంగా మాట్లాడంతో ప్రచారంలో హాజరైన బంజారాలు హర్షధ్వానాలు చేశారు. ఇటీవల బిఆర్ఎస్ లో చేరిన ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ (చిన్ని) లు వనమాకు మద్దతుగా ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన అద్భుత పథకాలతో గులాబి జెండా ఎరగడం ఖాయమని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఖాయమని తెలిపారు. సుజాతనగర్ మండలంలోని సర్వారం, కోయగూడెం, ఉప్పరిగూడెం, బేతంపూడి, జామ్లాతండా, మేడేపల్లి, రూప్లాతండా, నర్సింహాసాగరం తదితర గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మహిళలు పెద్దఎత్తున ఎదురేగి నీరాజనం పలి కారు. యువకులు, పార్టీశ్రేణులు, ఎమ్మెల్యేపై పూలవర్షం కురిస్తూ సాధరంగా గ్రామాల్లోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిలో కెసిఆర్ మార్కు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కొంతమంది టూరిస్టులు వస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కె సిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయమని తెలిపారు. లోకల్... నాన్లోకల్ కు పోటీ అన్నారు. వనమా గెలుపు నల్లేరుమీద నడకేనని, గ్రామాల్లో ప్రతి చోటా కార్యకర్తలు, మహిళలు నువ్వే రావాలి... ఎమ్మెల్యేగా వనమా రావాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నారన్నారు. ప్రజలను కంటికి రెప్పలాగా కాపాడుతూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పిలిస్తే పలికే నాయకుడుగా ఉంటున్న వనమాయే తమ నాయకుడన్నారు. కడవరకు ప్రజలకే తన జీవితం అంకితమని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ,సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ,ఎంపీపీ విజయలక్ష్మి , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి , ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ సంపు ,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి పిల్లలే దేశభవిషత్తు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 14 (మనం ప్రతినిధి) :** దేశ భవిష్యత్తు పిల్లలే అని, నేటి బాలలే రేపటి పౌరులని వారి ఉన్నతికి తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు అమ్మ ఒడే ప్రధమ బడి అని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. నేటి తరం బాగా చదువుకుంటే ఉన్నత ఉద్యోగం సాధించి భవిష్యత్తులో తల ఎత్తుకొని తిరిగే ఉద్యోగం సాధిస్తారని చెప్పారు. చదువుతో సమానత్వం సాధించవచ్చుని, ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేయాలని చెప్పారు. చిన్నారులు ఆటల్లో రాణించాలని, బలమైన ఆహారం తీసుకోవాలని, తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని హితువు పలికారు. నవంబర్ 14 పండిట్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రాజు, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, డిపిఆర్వో శ్రీనివాస్, ఇంటర్మీడియట్ విద్యా అధికారి సులోచన రాణి, డీఈఓ వెంకటాచారి, బాలల హక్కుల సంగం చైర్మన్ పేరు పెట్టాలి, తదితరులు పాల్గొన్నారు.





### జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో వేడుకలు

**ఇల్లందు, నవంబర్ 14 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం భారత దేశ మొదటి ప్రధాని జోహార్ లాల్ నెహ్రూ పుట్టినరోజు ని చిల్డ్రన్స్ డే గా గత కొన్ని దశాబ్దాలుగా నిర్వహించుకోవడం పరిపాటిగా కొనసాగుతుంది అందులో భాగంగా మంగళవారం ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నీ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. కొన్ని పాఠశాలలలో ఎస్సే రైటింగ్, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలు ఆటల పోటీలు పాటల పోటీలు చిత్రలేఖనం తదితర కార్యక్రమాలను ఆయా పాఠశాలలో ఊహించుకున్నారు విద్యార్థినీ విద్యార్థులు విద్య తో పాటు క్రీడారంగం పై ఆసక్తి చూపాలని ఎస్సై రైటింగ్ లో కాంపిటీషన్ విద్యలో పోటీ తత్వంతో చదవాలని దేశానికి విద్యార్థులు దిశా దశలను నిర్దించే స్థాయిలోకి ఎదగాలని రాజకీయ వ్యవస్థలో ఎదిగి ఉన్నతమైన రాజకీయా రంగంలో కూడా రాణించాలని దేశ సైన్సిస్ట్ లలో ఒకరుగా ఉన్నతమైన చదువులు చదవాలని చదువులతో పాటు ఆటపాటపాటల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలలో ప్రతి ఒక్కరూ పోటీ తత్వంతో పాల్గొనాలని విద్యార్థులకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలి

### పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి

**తొర్రూరు, నవంబర్ 14 (మనం న్యూస్ ):** సబ్బండా జాతి కొట్లాడు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబంలో బందీ అయిందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పడమటి తండా రాజమన్సింగ్ తండా, ఉప్పరగూడెం గ్రామాలలో అవతాపురం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ – పల్లె పల్లె కార్యక్రమాలలో బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం,కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని ఆమె తీయబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పులు కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటామని ఉన్నారు. 9 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని , రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతానికి కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రవీణ్ రావు ,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, జెడ్పిటిసి జాటోత్ కమలాకర్, మేకల కుమార్, సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు వీల్ చైర్ సౌకర్యాలు



**మహబూబాబాద్, నవంబర్ 14(మనం ప్రతినిధి):** జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.

మంగళవారం పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు విచ్చేసే దివ్యాంగులు వయోవృద్ధులకు ఏర్పాటు చేయబోతున్న వీల్ చైర్స్ పై జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి సిడిపిఓ లతో సంబంధిత ఎన్నికల సహాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 101 డోర్నకల్ నియోజకవర్గం 102 మహబూబాబాద్ నియోజక వర్గంలు ఉన్నాయన్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో 348 లొకేషన్ లలో 539 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని డోనకల్లో 161 ఉండగా మహబూబాబాద్ లో 187 లొకేషన్ లు ఉన్నట్లు చెప్పారు. 348 లోకేషన్లలో 348 వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 25వ తేదీ లోపుగా తాసిల్దార్లు అంగన్వాడి సూపర్వైజర్స్ ఆధ్వర్యంలో ప్రతి మండల కార్యాలయాలు మున్సిపాలిటీలకు వీల్ చైర్స్ పంపించనున్నట్లు తెలియజేశారు. వీల్ చైర్స్ సహాయకులుగా 17 సంవత్సరంలో ఉండి పార్టీలకతీతంగా సేవా దృక్పథంతో ఉన్న యువకులను మాత్రమే వాలంటీర్స్ గా ఏర్పాటు చేస్తామన్నారు వాలంటీర్స్ కి గుర్తింపుగా టీషర్ట్స్ టోపీలు అందజేస్తామన్నారు ఈనెల 30వ తేదీన పోలింగ్ ను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వారీగా 348 లొకేషన్ లలో వినియోగించేందుకు పాఠశాలల్లో వీల్ చైర్స్ అందుబాటులో ఉంచుతామన్నారు. ముందుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్స్ తో ట్రైల్ రన్ నిర్వహించాలని అధికారులను ఆ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తాసిల్దార్ అశోక్ కుమార్ సిడిపిఓలు శిరీష డెబోరా తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాన్ని పణంగా పెట్టి సాధించిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

- అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలి
- ఎర్రబెల్లిని లక్ష మెజార్టీతో గెలిపించాలి
- మూడు గంటల కరెంట్ కావాలా లేక 24 గంటల కరెంట్ కావాలా
- ఆటపాటలు బతుకమ్మలు స్వాగతం పలికారు
- ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు

**తొర్రూరు, నవంబర్ :14 (మనం న్యూస్ ) :** ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలందరూ కలిసి కాపాడుకుందామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మున్సిపల్ పట్టణంలో ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్నామని ,అలాంటి సాదించుకున్న రాష్ట్రాన్ని కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ మాటలకు బోల్తాపడద్దని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ బి ఆర్ఎస్ అభ్యర్థి మంత్రి దయాకర్ రావును లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుకున్నామని, అ గ్రామాల అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి సిసి రోడ్లు ,సైడ్ కాలువలు ,చెక్ డ్యాములు తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. గత కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు విపరీతంగా ఉండేవని ,త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు అనేక రీతులుగా ఇబ్బందులు పడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మిషన్ కాకతీయ తో చెరువులను నింపి సస్యశ్యామలమైందని ,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరును అందించామన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందజేస్తున్నామని, కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మూడు గంటల కరెంటు చాలని చెప్తున్నాడని మూడు గంటల కరెంట్ కావాలా లేక 24 గంటలు కావాలా ప్రజలు ఇంటి దగ్గరికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలు చర్చించుకొని కోరారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గతంలో పాలకుర్తి లో ఉన్న ప్రజలు ఇతర పట్టణాలు ప్రాంతాలకు వలస వెళ్లే బ్రతికే వారని ,ప్రస్తుతం పాలకుర్తి నియోజకవర్గానికి ఇతర రాష్ట్రాల నుండి కూలీలు వచ్చి జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టులు పూర్తిచేసుకుని కాలవల ద్వారా నీళ్లతో చెరువులు నింపి ఒక లక్ష 35 వేల ఎకరాలకు నీరు అందజేస్తున్నామని అన్నారు. అమెరికా నుండి విమానములో ఇక్కడ దిగి అభివృద్ధి చేస్తానని చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలో రాగానే రైతులకు ఎకరాన 16000 ఇస్తామని భరోసా ఇచ్చారు. కానీ పిసిసి అధ్యక్షుడు 10 హెచ్ పి ఓటర్తో మోటర్ తో ఒక గంటలో ఎకరం పారించవచ్చని చెప్పారు. కానీ రైతులందరూ టు హెచ్పి ,త్రీ హెచ్ పి మోటార్లతోనే పొలాలు పారించుకుంటారని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన 10 హెచ్పీ మోటర్ ను రైతులకు కొనిస్తావా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మోటర్లు ఉన్నాయని తెలిపారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ చుకున్నామని, అంతేకాకుండా దళితులు దళిత బంధు, గిరిజనులకు గిరిజన బంధు ఇస్తున్నామని అన్నారు .

గత ప్రభుత్వాలు ప్రజలను ఓటు బ్యాంకు గాని వాడుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రజల దీవెనల ద్వారా ఆరు సార్ల ఎమ్మెల్యేగా ,ఒకసారి ఎంపీగా గెలిచానని అన్నారు. ప్రజలందరూ మంత్రి అని పిలవకుండా దయాణాన్ని పిలుస్తారని వారి ఆప్యాయత అనురాగాలే నా గెలుపుకు నాంది అవుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ,రైతు బీమా, రైతుల పండించిన పంటను గిట్టుబాటు ధరతో కొనుగోలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి దయతో పాలకుర్తి నియోజకవర్గం లో ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాల విభజనలో భాగంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంగా, మరియు మున్సిపల్ పట్టణముగా కెసిఆర్ దయవల్ల ఏర్పాట అయిందన్నారు. కరోనా కష్టకాలములో ఆనందయ్య మందు ప్రజలకు అందించామని, అంతేకాకుండా ఆక్సిజన్ సిలిండర్స్ మరియు రెమెడీస్ ఇంజక్షన్లను అందజేసి ప్రజలను కాపాడుకున్నానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో మహిళలకు కుట్టు మిషన్ నేర్పించి ,కుట్టు మిషన్లు అందజేశానని, యువతకు డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించనన్నారు. పట్టణంలో 100 పడకల హాస్పిటల్ ను ఏర్పాటు చేయబోతున్నామని, పాలకుర్తి నియోజకవర్గం లోని గ్రామాలు తండాలలో సిసి రోడ్లు ,సైడు కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసుకున్నామని అంతేకాకుండా డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి ,కెసిఆర్ కిట్, ఆసరా పెన్షన్లు కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ తదితర పథకాలను ప్రజలకు నేరుగా అందజేస్తున్నామని, ప్రజలందరూ గమనించాలని కోరారు. మీరందరూ కారు గుర్తుకు ఓటేసి లక్ష మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన ప్రజలను వేడుకున్నాడు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కే కేశవరావు, మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ దయాకర్ రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, నరసింహారెడ్డి, ఆనంద భాస్కర్, జెడ్పి చైర్మన్ బిందు, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, ఎంపీపీ చిన్న అంజయ్య, గాంధీ నాయక్, స్థానిక వార్డు కౌన్సిలర్లు, బి ఆర్ఎస్ ఆయా మండలాల మండల అధ్యక్షులు ,సీనియర్ నాయకులు, మహిళలు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలకు ముందస్తు ప్రణాళిక : కలెక్టర్



**మహబూబాబాద్ నవంబర్ 14(మనం ప్రతినిధి) :** 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధింపుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం అవసరమని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.

మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాలపై జిల్లాలోని విద్యా శాఖ ఆధ్వర్యంలో వివిధ గురుకులాల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గత ఫలితాలు ను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం చేపడుతున్న ప్రణాళికలో మార్పులు అవసరమన్నారు. అందుకు కావలసిన మార్గాలను అన్వేషించా లన్నారు. ప్రణాళిక లేనిదే లక్ష్యాలు సాధించలేమన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలను రాబట్టడంలో విఫల మైన వారు పునరాలోచన చేయాలని, ఫలితాల సాధింపులో కృషి చేసిన వారిని అభినందించడమే గాక, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులను కూడా సన్మానిస్తామన్నారు. ఉత్తమ ఫలితాలకు యాక్షన్ ప్లాన్ రూపొందించు కోవడమే కాదని బాధ్యత వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య, జిల్లా మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, గిరిజన సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ.రాజ్యలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జయలక్ష్మి, మహాత్మా జ్యోతిరావు పూలే ఆర్.ఓ.సి అనిత జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.



## ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి

**గార్ల, నవంబర్ 14(మనం న్యూస్) :** స్వతంత్ర ఉద్యమకారుడు భారతదేశపు తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ జాతీయ స్త్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం మాజీ ఎంపీపీ ముల్కనూరు ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో గల నెహ్రూ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు ఎడ్ల అప్పయ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో అహర్నిశలు పోరాడి సుమారు 14 సంవత్సరాలు జైలు జీవితం గడిపిన నెహ్రూ జీవితం అందరికీ ఆదర్శమని భారత దేశంలో స్వాతంత్రం అనంతరం ప్రధానమంత్రిగా అతి పేదరికం అనుభవిస్తున్న ప్రజలను చూసి తన ఆస్తిలో 90% ఆస్తిని ప్రజలకు రాసిచ్చిన గొప్ప నేత పండిట్ జవహర్ లాల్ నెహ్రూని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి దేశానికి వెన్నుముకైనా రైతు అభివృద్ధిలో భాగంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి ప్రజలందరికీ ఆదర్శప్రాయుడయ్యాడని వారు అన్నారు. ఈ జయంతి వేడుకలలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీకొండ రాము, హాతీరాం నాయక్ ,గంధసిరి నాని గౌడ్ ,అల్లం వెంకటేశ్వర్లు , గాజుల కృష్ణ,పోలంపల్లి బిక్షపతి ,భానోత్ రాహుల్ నాయక్ , బానోత్ భావ్ సింగ్, షేక్ సద్దాం, గార్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోసు నాగేష్, గోసు కోటేష్, విఠల్ నాయక్, పొడిల నాగరాజు, మలోథ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో వచ్చేది బీజేపీనే

**తొర్రూరు, నవంబర్ 14 (మనం న్యూస్):** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గారి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో 5,6, వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కమలం జెండా ఎగురవేయడం ఖాయం అని జోస్యం చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అని, కేవలం ప్రచార ఆర్భాటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు. ద్రధాని నరేంద్ర మోడీ గారు తెలంగాణ లో రెండు సభలలో రెండు ప్రధాన హామీలను ఇచ్చారు అని ,బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని , ఎస్సీ వర్గీకరణ కోసం క్రృషి చేస్తానని హామీ ఇచ్చారు అని ఈరెండింటి తోనే తెలంగాణ లో ధళిత,బహుజన, గిరిజనులు అంతా బీజేపీ వైపు చూస్తున్నారు అని ఈసారి ఖచ్చితంగా తెలంగాణా లో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్ ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. డబ్బు సంచులతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజాస్వామ్య వ్యవస్థ ను అపహాస్యం చేస్తున్నారు అని,ప్రజలు చాలా చైతన్యవంతులని ఈసారి ఖచ్చితంగా స్థానికులకే పట్టం కట్టి స్థానికేతరులైన బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులను



పాలకుర్తి నుండి తరిమి కొట్టడం ఖాయమని తెలిపారు. బీజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, శేఖర్, జలగం రవి, విజయ్ కుమార్, సంతోష్,కాగు నవీన్,గంధం రాజు, చలపతి, నూకల నవీన్, శివ, జగదీష్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరు

**జిల్లా కలెక్టర్ కె శశాంక**

**మహబూబాబాద్:నవంబర్,14(మనం ప్రతినిధి) :** బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ కె శశాంక అన్నారు. మంగళవారం బాలసదనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా బాలికల బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశంక ముఖ్యఅతిథిగా పాల్గొని బాలబాలికలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాల బాలికలందరూ సరైన పోషక ఆహారం తీసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని తెలియజేశారు జిల్లాలో బాలురగోసం చిల్డ్రన్ హోం అవసరం ఉందని, బాలికల బాలసదనం లో రక్షణ సంరక్షణతో పాటు వారికి డ్రాయింగ్, డాన్స్,ఆర్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం బాలల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలకు బహుమతులను అందజేశారు . కేక్ కట్ చేసి బాలికలకు శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు , జిల్లా వైద్యాధికారి అంబరీష , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డా .నాగవాణి, సభ్యులు డా. అశోక్ , డా.డేవిడ్ ,బాల రక్షాభవన్ కోఆర్డినేటర్ లక్ష్మి, సిడిపిఓ లు డెబోరా ,శిరీష బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాత వనమా గెలుపు కోసం మనవరాళ్లు ఇంటింటి ప్రచారం

### ప్రచారంలో డాక్టర్ వనమా అలేఖ్య, హర్షిణి మనీషా



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన మనుమరాళ్ళు డాక్టర్ వనమా అలేఖ్య, హర్షిణి మనీషాలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారుచెలక, పాతబంగారుచెలక, లక్ష్మీపురం గ్రామలలో బి ఆర్ ఎస్ వినియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో వనమా మనుమరాళ్ళు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా అలేఖ్య మాట్లాడుతూ, వనమా చేసిన అభివృద్ధి పనులు అందరూ కూడా గుర్తుంచుకొని మరలా వనమాను ఆశీర్వదించాలని కోరారు. వనమా హర్షిణి మాట్లాడుతూ, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు తమ ఓటు వేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బరపటి ప్రసాద్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, కాసుల వెంకట్ ముత్యాల వీరభద్రం, ఆర్ఎంపీ గాయత్రి, బట్టు మంజుల, అశోక్,అభి,బరపటి పట్టాభి,బరపటి శ్రీనివాసరావు, మన్నె నవీను,కృష్ణ, గంప శివ, కళ్యాణి, తేజమ్మ, భారతి, శరణ్య, బిఆర్ఎస్వి నాయకులు మొయినుద్దీన్, కంచర్ల రామారావు, బర్ల అన్వేష్,బండ్ల ప్రశాంత్,గూని యశ్వంత్, సాంబ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గుడిపుడి నవీన్ రావు

**మరిపెడ, నవంబర్ 13(మనం న్యూస్):** మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి చెందిన గుడిసె వెంకటయ్య (85) గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మృతదేహాన్ని కి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .వీరి వెంట స్థానిక సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, వీరమల్లు, సేవ్య, మోరా చిన్న వెంకన్న, వీరన్న, వెంకట మల్లు విజయ్, గోపాల్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి షాక్

... కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు
... పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**కూసుమంచి, నవంబర్ 14 (మనం న్యూస్) :** కూసుమంచి మండలంలో అధికార బీఆర్ ఎస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీ కూసుమంచి మండల ఉపాధ్యక్షులు ఇంటూరి నారాయణ కాంగ్రెస్లో చేరారు. కేశవాపురంలోని అయన ని వాసానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం వెళ్లి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంకా చేగొమ్మ సొసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, నాయకులు ఇంటూరి మాధవరావు, పోటు గణపతి, బిక్కసాని హరీష్ తో పాటు 20 కుటుంబాలు హస్తం గూటికి చేరాయి. ప్రభుత్వ నిరంకుశ తీరు నచ్చక వచ్చామని నాయకులు తెలుపగా... ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ మీ శీనన్న అండగా ఉంటారని అభయమిచ్చారు...టీడీపీ మండల అధ్యక్షుడు, నాయకుల మద్దతుటీడీపీ కూసుమంచి మండల అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు పొంగులేటి శీనన్నకు మద్దతు తెలిపారు. ఇంకా టీడీపీ నాయకులు నల్లమల్ల గోపీనాథ్, కట్టా వెంకటరమణ, నల్లమల కృష్ణ, మిక్కినేని రంగయ్య తదితరులు పొంగులేటికి మద్దతు ప్రకటించారు.

# బాలలంటే నెహ్రూకు ఎంతో ఇష్టం



**వైరా రూరల్, నవంబర్ 14(మనం న్యూస్):** భారతదేశం మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కు బాలలంటే ఎంతో ఇష్టమని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని దేశానికి ఎంతో ఎనలేని సేవలు చేశారని ఆయన స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు తాటిపూడి ప్రాథమిక పాఠశాల యందు నెహ్రూ గారి పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడంతో పాటుగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులుగా నోట్ బుక్స్ మరియు స్వీట్స్ అందజేసినారు. మరొక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరా సభ్యులు బండారు సరిత ఆధ్వర్యంలో గొల్లెనపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడమైనది ఈ కార్యక్రమాలలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, బండారు సరిత, తాటిపూడి ప్రధాన ఉపాధ్యాయులు పి. రామచంద్రయ్య, గొల్లెనపాడు ప్రధానోపాధ్యాయులు కే. సి వెంకటేశ్వర్లు, ఒ.పవన్ కుమార్ ఏం. చంద్రశేఖర్ హనుమంతరావు, తల్లితండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొనినారు

# బీఆర్ఎస్ కు ఓటేసి.. ..మదన్ లాల్ ను గెలిపించండి

12 వార్డు ఎన్నికల ప్రచారం లో
బీఆర్ యస్ నాయకులు



**వైరా, నవంబర్ 14(మనం న్యూస్):** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి సహకరిం చాలని బీఆర్ యస్ పార్టీ నాయకులు అన్నారు .,మంగళవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు లో కౌన్సిలర్ వనమా విశ్వేశరావు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గెలుపు కోరుతూ గడప గడపకు ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళిన బీఆర్ యస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినా అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు – ఓటు వేసి మదన్ లాల్ ను గెలిపించాలని కోరేరు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, ,కౌన్సిలర్ మాదినేని సునీత,డాక్టర్ భూమత క్రిష్ణా మూర్తి,డాక్టర్ కాపా మురళి క్రిష్ణా, మాదినేని రామానారయణ,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,బోయినపల్లి క్రిష్ణా మూర్తి, మేదరమెట్ల శ్రీనివాస్ రావు,,వజినేపల్లి చక్రవర్తి,కట్టా నాగేశ్వరరావు,బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి,మిట్టపల్లి కిరణ్,కొల్ల రాంబాబు,మిట్టపల్లి నాగేశ్వరరావు,గంగాధర్,నాకల వాసు,కొణతాలపల్లి సుబ్బారావు,తోట నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి రెడ్డిని గెలిపించాలి

..సిపిఐ కాంగ్రెస్ వైఎస్ఆర్‌టిపి కార్యకర్తల విస్తృత ప్రచారం



**తిరుమలాయపాలెం, నవంబర్ 14(మనం న్యూస్):** తిరుమలయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో సిపిఐ, వైయస్సార్ టిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కాకరవాయి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఆరు గ్యారెంటీలను ప్రజలలో విస్తృతంగా పర్యటించి వివరించి ప్రజలకు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఉపేందర్, కట్కూరు శ్రీనివాసరెడ్డి, మోరపాక నాగయ్య, గూడూరు ఉమామహేశ్వర్, కొత్తపల్లి సరిత,భూక్య శ్రీను,ఉప్పునూతల నాగేశ్వరరావు,బుద్ధ కనకయ్య,దోనెపల్లి వెంకన్న, దారావత్ శ్రీను, పల్ల వెంకట్రెడ్డి, వేదం హరిహర కుమార్, గుండాల లింగయ్య, మక్కల శ్రీను, గుండెబోయిన ముత్తయ్య, సురిగి ఆంజనేయులు, రాములు, కొత్తపెల్లి సైదులు, బండారు పుల్లారెడ్డి,భూక్య విజయ్, తౌడబోయిన గోపయ్య, భూక్య అంజనేయులు బండారు సురేష్ రెడ్డి, భూక్య శ్రవణ్, దంతాల మలుసూరు, తబడబోయిన పుల్లయ్య, నల్లగట్టు సామేలు, భూక్య వినయ్, భూక్య వినోద్,పెనుగొండ ఉపేందర్, కొత్తపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి వార్షికోత్సవం



**వైరా రూరల్, నవంబర్ 14(మనం న్యూస్):** వైరా మండల పరిధిలోని మునలిమడుగు గ్రామంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన మందిరంలో 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు చింతనిప్పు కరుణాకర్రావు, ఉపసర్పంచ్ విసనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ గత 14 సంవత్సరాలనుండి పాస్టర్ మాథ్యూస్ ఆధ్వర్యంలో మునలిమడుగులోని ప్రజలు ఆధ్యాత్మికంగా ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. పాస్టర్ మాథ్యూస్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కరుణాకర్ రావు మొదటి నుండి చర్చికి సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారని ఈ సందర్బంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విసనపల్లి శ్రీను, రవి, హనుమంతు, వెంకటి, గ్రామీణ వైద్యులు కృష్ణ, నరేష్ గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కూసుమంచి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



**ఖమ్మం, నవంబర్ 14(మనం న్యూస్):** కూసుమంచి మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీలు, పలు కుటుంబాల వారు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి చేరారు. గంగాబండా తండాకు చెందిన 50కి పైగా కుటుంబాలు జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, వడ్తియా సుందర్ నాయక్ ఆధ్వర్యంలో పొంగులేటి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో కండువా కప్పుకున్నారు. అదేవిధంగా వాల్యాతండాకు చెందిన మాజీ సర్పంచ్ బాణోతు శ్రీను, వార్డు మెంబర్ బాణోతు నరేష్ తో పాటు 150కి పైగా కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరాయి. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ బాణోతు సుజాత సత్యం, అర్వపల్లి జనార్ధన్, నాగండ్ల నర్సింహారావు, వీరన్న తదితరులున్నారు.